THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 91 • హైదరాబాద్ 1965 ఏప్రిల్, 8 గురువారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

బూటకపు విద్యాసంస్థల నిర్మూలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

విద్య పేరుతో వ్యాపారాన్ని చేసే బూటకపు సంస్థల నిర్మూలించేందుకు ప్రభుత్వము శాసనాన్ని రూపొందించే విషయము ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో కేంద్ర విద్యామంత్రి ఎం. సి. చాగ్లా తెలిపారు.

ఇట్టి బూటకపు విద్యాసంస్థల నిర్మూలించేందుకు ప్రభుత్వము తగు చర్య తీసుకోవాలని కేంద్ర విద్యా సలహాకోర్టు ఇటీవల ఏకగ్రీవముగా తీర్మానించినదని గూడా వివరించారు.

కావలెను

మా కార్యాలయములో పనిచేయుటకు అనుభవము గల కంపోజిటర్లు కావలయును. యోగ్యతనుబట్టి వేతనం నిర్ణయించబడును. దరఖాస్తులు ఈ క్రింది చిరునామాకు పంపవలయును.

మేనేజర్

గోలకొండ పత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాద్.

కచ్‌సంధుసరిహద్దులోపాకిదురాక్రమణ: రెండుచౌకీలఏర్పాటు

లోకసభలో హోంమంత్రి శ్రీనందాప్రకటన

సరిహద్దు రక్షణకు ప్రభుత్వం సముచితచర్యల తీసుకుంటుందని హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కచ్ ప్రాంతమందలి కంజర్‌కోట్ వద్ద ఇండియా పాకిస్తాన్ సరిహద్దు 'యథాస్థితికి' పాక్ అధికారులు భంగాన్ని కల్గించారని నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా ప్రకటించారు.

ఈ సరిహద్దు ప్రాంతాన్ని పర్యటించివచ్చిన హోంమంత్రి శ్రీ డి. సి. శర్మ తదితరులు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నందా పాక్ అధికారులు అక్రమంగా మన భూభాగంలో 18 వందలు మరియు 2 వేల గజాలలోపున రెండు నిలువుచౌకీల ఏర్పరుచుకున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వానికి పలుమారులు జ్ఞాపికల పంపినా రాజ్‌కోట్ రేంజి పోలీస్ డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్, పశ్చిమ పాకిస్తాన్ రేంజర్స్ డి. జి. సమావేశాన్ని ఏర్పరచలేదని మన దౌత్యవర్గాల ద్వారా ప్రభుత్వం ఈ సరిహద్దు ఉల్లంఘనను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనడానికి కృషిచేస్తున్నదని హోం మంత్రి తెలిపారు.

సరిహద్దు సంఘటితత్వాన్ని పరిపోషించడానికి సరిహద్దులోనికి పాకిస్తాన్ తొచ్చుకొని రావడాన్ని సమర్థంగా ఎదుర్కొనడానికి భారత ప్రభుత్వం తగు చర్యల తీసుకొంటూ ఉండగలదని హోం మంత్రి సభకు హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ ఈ సరిహద్దులో పెద్ద పెట్టున సైన్యాన్ని కేంద్రీకరించి సరిహద్దు పొడవునా కందకాలు త్రవ్వినది నిజమేనా అని శ్రీ సౌందారు వా ప్రశ్నించాడు. ఇదే ప్రాంతములో మరోచోట గూడా పాకిస్తాన్ సైనికులు ముందుకుచొచ్చుకొని వచ్చారా? అయితే వారిని వెనక్కు నెట్టడానికి ప్రభుత్వము ఎట్టి చర్యల తీసుకున్నది అని అడిగాడు.

ఈ విభాగములో ఏమి జరుగుతున్నదో ప్రభుత్వం గమనిస్తూనే ఉన్నదని ప్రస్తుతం యింతకన్నా వివరంగా చెప్పడం బాగుండదని సభవారు గ్రహిస్తారని తాము భావిస్తున్నామని శ్రీ నందా సమాధానమిచ్చారు.

పాకిస్తాన్ అధ్యక్షునిగా తిరిగి అయూబ్ ఎన్నికయినప్పటి నుండి పాకిస్తాన్ విధానం యెక్కువ దురాక్రమణ పూరితంగా మారినదని ఇండియా- పాకిస్తాన్ యితర సరిహద్దుల గూడా ప్రభుత్వం జాగ్రతగా కనిపెడుతూ ఉండాలని ప్రొఫెసర్ శాస్త్రి కోరారు.

శ్రీ నందా అవునన్నారు.

ప్రభుత్వ విధానం బలహీనముగా ఉన్నదన్న మడిరామ్ బాగ్రి విమర్శపై ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో చేయగలిగినంతగా చేస్తున్నదని బలహీనత ప్రశ్నే లేదన్నారు వీరు.

ఎన్.వి.పాండే వేసిన మరోప్రశ్నకు సమాధానమిస్తూ మనభూభాగం కొంత తమకు చెందాలని పాకిస్తాన్ వివాదాన్ని లేవదీసిందని ఆ భూభాగం మనదేనన్నదములో సందేహము లేదన్నారు నందా.

యు. ఎం త్రివేది మన సరిహద్దుల సంరక్షణ గూర్చి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఆహ్వానించారు. ఈ హామీ ఆచరణలో కాన్పించాలన్నారు. జె. యస్. మెహతా పాకిస్తాన్ ఆక్రమించిన ఈ భూభాగాన్ని ఖాళీ చేయించడానికి ప్రభుత్వం యేమిచర్యలు తీసుకుంటున్నదో తెలుసుకొన గోరారు.

హత్య కేసులో ఏడుగురికి జన్మఖైదు

మచిలీపట్టణం, ఏప్రిల్ 7

కోటఅమ్మయ్య అనునతని హత్య చేసినందుకు కృష్ణాజిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి ఎం. బి. ఎ. మూర్తి గత సోమవారం ఏడుగురికి జన్మఖైదు విధించారు.

1964 అక్టోబర్‌లో ఈ ఏడుగురు నిందితులు కోటపెద్ద సుబ్బారావు హరిప్రసాదరావు ఉదయసూర్య భాస్కరరావు శ్రీరాములు పెరుమల్లి తుంగల రామకృష్ణయ్య వెరికుటి రామారావు గొడ్డళ్ళు బరిసెలతో అమ్మయ్యపై దాడిచేసి తీవ్రంగా గాయపరచారు.

పాత నేరాలు వెల్లడించుకొంటేనే విడుదల

అతివాద కమ్యూనిస్టుల్ని గురించి లోకసభలో మంత్రి శ్రీహాథీ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ప్రస్తుతం నిర్బంధంలో వున్న కొందరు కమ్యూనిస్టు అతివాదులు తమను విడుదలచేస్తే కమ్యూనిస్టు కార్యకలాపాలపై పశ్చాత్తాపం వెలిబుచ్చుతూ ప్రకటనచేయగలమంటూ ప్రభుత్వానికి వ్రాశారని నేడు లోకసభలో దేశీయాంగ శాఖ స్టేటుమంత్రి శ్రీ జె. యల్. హాథీ వెల్లడించారు.

శ్రీ పి.ఆర్. చక్రవర్తికి సమాధానమిస్తూ అరెస్టుచేయబడని కొందరు కమ్యూనిస్టు అతివాదులు మితవాద కమ్యూనిస్టు పక్షములో చేరుతామని ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయాన్ని ప్రభుత్వము దృఢపరిచే స్థితిలో లేదని శ్రీ హాథీ అన్నారు.

సప్లిమెంటరీలకు సమాధానమిస్తూ అతివాదులు కేవలం పశ్చాత్తాపం వెలిబుచ్చడంతో సరిపోదని, వారుఎలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నారో ప్రకటిస్తే-వాటిఆధారంగా నిర్ణయం తీసుకొనబడుతుందని శ్రీ హాథీ చెప్పారు.

శ్రీ హాథీ వివరిస్తూ ఇలా అన్నారు;-

ఇంతకుముందు ముగ్గురు తమాపణ కోరారు. వారిలో ఇద్దరు డబ్బుకోసం పత్రికలు ప్రచురించి అతివాదులకు తోడ్పడ్డామని చెప్పారు. ఇక నుండి పత్రికలు ప్రచురించమని వాగ్దానము చేశారు.

శ్రీ డి.సి. శర్మకు సమాధానమిస్తూ అతివాదులయిన కమ్యూనిస్టునాయకులను కార్యకర్తల కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తూ వుందని మంత్రి అన్నారు. శ్రీ వాసుదేవన్ నాయర్- ప్రభుత్వం కనీసము ఒక్క కేసునయినా కోర్టులో విచారించడానికి ఎందుకు వెనుకంజవేస్తోంది? శ్రీ హాథీ-రాష్ట్రప్రభుత్వాల రక్షణకోసము ఈ కేసులను కోర్టుధాకా తీసుకెళ్ళడంలేదు. శ్రీ పి.వి. శామన్- అతివాద కమ్యూనిస్టుల దేశద్రోహకర కార్యకలాపాలకు చైనా దౌత్యకార్యాలయము సక్రియ పాత్ర వహించి సహాయము చేస్తున్నప్పుడు ప్రభుత్వం దౌత్యసంబంధాలను ఎందుకు తెగతెంపులుచేసుకోదు. చివరికి దేశంలో చైనాదౌత్యఅధికారుల ప్రయాణాలపై కొన్ని నిర్బంధాలను ఎందుకు విధించదు?

శ్రీ నందా-ఈ విషయాలను వివిధ ఉద్దేశాలనుసరించి పరిశీలిస్తూవున్నాం. అతివాదకమ్యూనిస్టులకు పెకింగ్‌తో సంబంధం వుందని హోంమంత్రి ప్రకటించినప్పుడు చైనా దౌత్యకార్యాలయము ఆ ప్రకటనను ఖండిస్తూ అభియము నిరాధారము, కట్టుకథఅని, అబద్ధమని చేసిన ఒకపత్రికా ప్రకటనపై భారతప్రభుత్వం అభిప్రాయము ఏమిటని శ్రీ హెచ్.బారువా అడిగారు శ్రీ నందా ఇలా జవాబుఇచ్చారు- ఆ పై మాటలనే చైనా ప్రకటనకు వర్తింపచేశారు. అవే నిరాధారమైనవని, బూటకమైనవని. ఆ ప్రకటనను కనీసం పరిశీలించవలసిన విలువ కూడా లేదు.

శ్రీ చక్రవర్తికి సమాధానమిస్తూ అతివాద- మితవాద కమ్యూనిస్టులు మళ్ళీ కలుస్తున్నారని తాను భావించడము లేదని శ్రీ హాథీ అన్నారు

విదేశీ మారక ద్రవ్యార్జనకై చర్మ పరిశ్రమకు ప్రోత్సాహం

శ్రీ సంజయ సేన్ సూచన

కాన్పూర్, ఏప్రిల్ 7

భారతదేశం ముడిచర్మాన్ని కొంతమాత్రమే పదునుచేసిన చర్మాన్ని ఎగుమతి చేయడంమాని తయారుచేసిన పాదరక్షలను ఇతర చర్మసామాగ్రులను విదేశాలకు ఎగుమతి చేయడంవల్ల వచ్చే రెండు ప్రణాళికల కాలంలో ఈ పద్దుపై బాగా ద్రవ్యాన్ని ఆర్జించవచ్చని చర్మసామగ్రి ఎగుమతుల ప్రోత్సాహక సమితి చైర్మన్ శ్రీ సంజయ ఘోష్ ఇక్కడ పేర్కొన్నారు.

ప్రస్తుతం మనం విదేశాలకు ఎగుమతిచేసే ముడిచర్మాన్నే చర్మ సామగ్రులుగా మార్చి ఎగుమతిచేసిన ఇప్పటికన్నా రెండితల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చని వీరన్నారు.

నాల్గవ ప్రణాళికలో తమ సమితిరు. 10 కోట్ల విలువచేసే చర్మ సామగ్రిని ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నదన్నారు. చర్మ సామగ్రిని పెద్దపెట్టున తయారుచేసే పరిశ్రమలను ప్రభుత్వం తగు విధంగా ప్రోత్సహించడంలేదన్నారు వీరు. జనవరి పరిశ్రమకువలెనే ప్రభుత్వం చర్మపరిశ్రమకు ఆర్థిక తదితర సహాయాలనిచ్చి ప్రోత్సహించాలన్నారు.

కార్మికసంఘాల నమోదు

హైదరాబాదు, ఏప్రిల్ 7

భారత కార్మికసంఘాలచట్టంకింద దిగువతెల్పిన కార్మికసంఘాల పేర్లు నమోదుచేయబడ్డాయి.

కాకినాడలోని ఆంధ్రప్రదేశ్ బోటు యార్డు (చేపలు) పనివారలసంఘము శ్రీ సి.హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షులు, శ్రీ సి. హెచ్. సత్యం కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కాకినాడలోని మున్సిపల్ పనివారల సంఘం శ్రీ చెన్నాబాబులు, అధ్యక్షులు శ్రీ ముత్యాల భీమయ్య, ప్రధాన కార్యదర్శి.

నిజామాబాద్‌లోని నిజాంసాగర్ ప్రాజెక్టు పనివారలసంఘం. శ్రీ అమలుర్ రహమాన్ అధ్యక్షులు, శ్రీ వేమూరి య్య ప్రధానకార్యదర్శి.

నెల్లూరుజిల్లా, గిద్దలూరులోని గిద్దలూరు వ్యవసాయకార్మికసంఘం, శ్రీ సి.సి.సుబ్బయ్య, అధ్యక్షులు శ్రీ గూడూరు వెంకటసుబ్బయ్య కార్యదర్శి.

హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల కార్పొరేషన్, పింగాణీ సర్వీసింగ్ కేంద్రం పనివారలసంఘం శ్రీ మహ్మదు ఘయిజొద్దీన్ అధ్యక్షులు శ్రీ డి. విద్యానంద ప్రధానకార్యదర్శిగా వ్యవహరిస్తారు.

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంలోని పెద్దాపురం మునిసిపల్ పనివారల సంఘం. శ్రీ సింగంపల్లి వీరన్న అధ్యక్షులు, శ్రీ రంగాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి. నిజాంద్రాబాదులోని ఇండియన్ స్టీల్ పరిశ్రమల పనివారలసం. శ్రీ యల్. నారాయణ అధ్యక్షులుగాను, శ్రీ బలరాం. ప్రధానకార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

కర్నూలులోని ప్రభుత్వ ప్రజారోగ్య శానిటరీ పనివారలసంఘం. శ్రీ పి. యస్. కృష్ణమూర్తి అధ్యక్షులు, శ్రీ పి సాంబన్న ప్రధానకార్యదర్శి.

కాంగ్రెసు కార్యవర్గసమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఈనెల 21లేక 22వ తేదీన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశము జరుపబడుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు తెలిపారు.

కరీంగంజ్ సరిహద్దులో పాక్ దళాల కేంద్రీకరణ

రెండు రోజుల నుండి నిరంతరంగా కాల్పులు

షిల్లాంగ్, ఏప్రిల్ 7

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోగల కరీంగంజ్ పట్టణానికి పన్నెండు కిలోమీటర్ల దూరములోగల గోవింపపూరు సరిహద్దు ప్రాంతముపై నిన్నా నేటి ఉదయము తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళమువారు భారీ కాల్పుల పాగిస్తున్నారు.

తొలుత మందముగా ప్రారంభమైన ఈ కాల్పులు తీవ్రరూపముదాల్చాయి. సోమవారము మధ్యాహ్నము నుండి ప్రారంభమైన ఈ కాల్పులలో ఇంకా ఎవరూ గాయపడటము లేక మరణించడము జరిగినట్టు వర్తమాన మేమీ అందలేదు. ఈ ప్రాంతములో పరిస్థితి అస్థిమితత్వము చాలుస్తున్నది.

సరిహద్దులోని ఈ విభాగములో ఉల్లంఘనలు జరిగినటులు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకొన బడినాయి. కరీంగంజ్‌కు అభిముఖముగా రెండు వందల ఏబది కిలోమీటర్ల ప్రాంతంలో పాకిస్తాన్ పెద్దపెట్టున సైన్యాన్ని కేంద్రీకరించింది. పాకిస్తాన్ ఈ సరిహద్దులో సదా ఉద్రిక్తతను ఉంచదలుస్తున్నదని తలచాల్సి వస్తున్నది. సరిహద్దు రక్షణ దళాల ఉన్నతాధికారులు ఈ స్థితికి పరిస్థితుల అవగాహన చేసుకొనడానికి వెళ్ళారు.

అయిదు యు. యస్. విమానాల కూల్చివేత

హాంకాంగ్, ఏప్రిల్ 7

ఉత్తరవియత్‌నామ్‌పై నేడు జరిపిన దాడులలో అయిదు యు. యస్. విమానాలు కూల్చబడినాయని మరికొన్ని చెడగొట్టబడినాయని పెకింగ్ రేడియో ప్రకటించింది.

రూ. 22 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఆదా

జాతీయ పరిశోధనాలయాలచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఈ వేళ లోకసభలో శ్రీ మధు దండవతే, శ్రీ కిషన్‌పట్నాయక్‌లు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంఇస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా జాతీయ పరిశోధనాలయాలు విదేశాలనుంచి తెప్పించుకొనే వాటికి ప్రత్యామ్నాయంగా దేశంలోనే ఆయా రసాయనాలు మొదలైనవి తయారుచెయ్యడంవల్ల అయితేనేమి దేశంలో లభించే ముడి సరుకు వినియోగించడంవల్ల అయితేనేమి రూ. 22 కోట్ల విలువ మేరకు విదేశీ మారక ద్రవ్యం ఆదా అయ్యిందని, రక్షణకు సంబంధించిన సమస్యలకు 87 సందర్భాలలో ఈ పరిశోధనాలయాలలో పరిష్కారం కనుగొనబడినదని తెలియచేశారు.

ఉత్తర వియత్నామ్ సైనిక స్థావరాలపై యు. ఎస్. విమానాల దాడి

సైగాన్, ఏప్రిల్, 7

ఉత్తరవియత్‌నామ్‌లోని ప్రధాన రహదారిపైగల సైనిక స్థావరాలను సరఫరా కేంద్రాలను విధ్వంసం చేయడానికి 85 యుసైఎచ్ స్టేట్సు నౌకాదళ విమానాలు నేడు పూనుకున్నాయి; పెక్కు రాకెట్‌లను బాంబులను ప్రయోగించాయి. దక్షిణవియత్‌నామ్‌తో కలిపే ప్రధాన రహదారిని విధ్వంసము చేయడమే ఈ విమానదాడిలక్ష్యము యు. ఎస్. విమానాలు ఏడు సైనిక లారీలధ్వంసం చేశాయి నాల్గింటిని చెడగొట్టాయి.

ఈ విమానాలు మొత్తం 20 టన్నుల రాకెట్‌లను నాపాలం బాంబులను వేశాయి.

వీట్‌నాం సమస్యపై ఉథాంట్ సూచనకు చైనా నిరాకరణ

న్యూయార్క్, ఏప్రిల్ 7

వీట్నాం సమస్యపై ఏడు రాజ్యాల సమావేశాన్ని ఐక్యరాజ్యసమితిఉన్నత కార్యదర్శి ఉథాంటుప్రతిపాదించారు. ఈప్రతిపాదన తమకేమాత్రం ఆమోదయోగ్యం కాదని చైనాత్రోసిపుచ్చింది చైనా అభిప్రాయం అల్జీరియా రాయబారిద్వారా ఉథాంట్‌కు నిన్న తెలియజేయబడింది.

వీట్నాంసమస్య కేవలం వీట్‌కాంగ్ సంస్థకు, అమెరికాకుమాత్రం సంబంధించిన వివాదమని కమ్యూనిస్టుచైనా నిర్దిష్టాభిప్రాయం.

ఇటీవల అల్జీర్స్‌కు వెళ్ళినప్పుడు చైనా ప్రధాని చౌఎన్‌లై అల్జీరియా అధ్యక్షుడు అహ్మద్ బెన్ బెల్లాతో కావించిన చర్చలు ఆధారంగా చైనా జవాబు తెలియజేయబడింది.

దక్షిణ వీట్నాం పరిస్థితితో ఉత్తర వీట్నాం ప్రభుత్వానికి గాని, చైనా ప్రభుత్వానికిగాని నేరుగా ఎట్టి సంబంధంగాని ప్రమేయంగాని లేదని చౌఎన్ లై అభిప్రాయం.

షేకబ్దుల్లాకు ప్రభుత్వ నిర్ణయం అందవేత

కైరో, ఏప్రిల్ 7

షేకబ్దుల్లా ఆతని బృందము ప్యాస్‌పోర్టులు కేవలము హజ్ యాత్రకు మాత్రమే పరిమితముచేస్తూ భారత ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వానికి ఇక్కడి భారత దౌత్య కార్యాలయం తెలిపింది. తమ హజ్ యాత్ర తర్వాత షేకబ్దుల్లా తిరిగి కైరో రాదలిచారు.

జెడ్డాలోని భారత దౌత్య కార్యాలయానికి షేకబ్దుల్లాకు ప్రభుత్వ నిర్ణయము తెలుపవలసినదిగా ఆదేశమివ్వబడినది.

ముఖ్యమంత్రి ఎన్నికల పిటిషన్ విచారణ:-

తమపై చేయబడిన ఆరోపణలు అసత్యాలని శ్రీబ్రహ్మానందరెడ్డి ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 7

గత జనరల్ ఎన్నికలలో ఫిరంగిపురము నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసనసభకు అక్రమ పద్ధతులఅనుసరించి ఎన్నికయినారని పెట్టుకున్న ఎన్నికల పిటిషన్‌ను విచారిస్తున్న ట్రిబ్యూనల్ ముందు నేడు సాక్ష్యమిస్తూ ముఖ్యమంత్రి తాము నెగ్గడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకున్నారని, ఓటర్లకు భూములను ద్రవ్యాన్నిచ్చి ఓట్లువేయించుకున్నారని, ప్రభుత్వ ధనాన్ని వాడుకున్నారని, చేయబడిన ఆరోపణలు సరియైనవికావని ఖండించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభకు ఎన్నికకావడాన్ని రద్దుచేయాలని ఈ నియోజక వర్గపు ఓటరు సి. హెచ్. సుబ్బారావు పిటిషన్ పెట్టుకున్నాడు. ఈనియోజక వర్గంనుండి పోటీచేసిన స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ కె. చంద్రమౌళి ఎన్నికయినటుల ప్రకటించాలని న్యాయస్థానాన్ని కోరాడు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి 5081ఓట్లమెజారిటీతో ఎన్నికయినారు. వీరికి 27494 ఓట్లు రాగా ప్రత్యర్థికి 26991 ఓట్లు వచ్చాయి.

ఈ ట్రిబ్యూనల్ ఇప్పటివరకు 98 గురు సాక్ష్యుల విచారించింది. 58 మంది పిటిషనర్ వైపున 42 మంది రెస్పాండెంట్ బ్రహ్మానందరెడ్డి వైపున సాక్ష్యమిచ్చారు. ఈ ట్రిబ్యూనల్ న్యాయమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జి ఎ.శ్రీనివాసాచారి.

పిటిషనర్ తనదరఖాస్తులోఅప్పుడు ఆర్థిక మంత్రిగాఉన్న బ్రహ్మానందరెడ్డి అతని అనుచరులు నారెడ్ల వెంకయ్య సమితిక్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్‌తో సహా ఓట్లు సంపాదించడానికి పెక్కు అవినీతిచర్యలకు దిగారని బహిరంగ సభలో పాలిత ఓటర్లకు భూములను ద్రవ్యాన్ని పంచారని పేర్కొన్నాడు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు అనుకూలముగా పనిచేసినవారికి ఉద్యోగాల ఇప్పించడంలో ఆర్థికమంత్రిగా తన అధికారాన్ని వాడారని తనకు ప్రచారం చేసిపెట్టిన విడి ఓ.తహబాదిలా శాకుండా నిరోధించాడని పిటిషనర్ ఆరోపించాడు. ప్రభుత్వ యంత్రాంగాన్ని అధికారాన్ని ఈవిధంగా వినియోగించి ఎన్నికల విధానాన్నే పూర్తి నిరుపయోగపరచారన్నాడు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తాముకుంత్రిగా తమ అధికారాన్ని ఎన్నికలలో గెలుచుకొనుటకు ఉపయోగించుకొనలేదని వాదించారు. ఓటరుకు ఉద్యోగాలు సంపాదించిపెట్టలేకన్నారు.ఓటర్లకు డబ్బును భూములను లంచముగా ఇచ్చారన్న ఆరోపణఖండిస్తూ హరిజనులకు ఇండ్లను కట్టిచ్చిఇస్తానని గాని ప్రత్యనవాయం చేస్తానని గాని జాగ్రాన్నంచేయలేకన్నారు వి. డి. ఓ. తహబాదిలాశాకుండా కూడా తాము ప్రయత్నించలేదని తెలిపారు.

సమాజాభివృద్ధి సహకార మంత్రాంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

సమాజాభి వృద్ధి సహకార మంత్రాంగము యథాప్రకారం ప్రత్యేక అస్తిత్వాన్ని కలిగి ఉంటుందని కేంద్ర సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడులోకసభలో ప్రకటించారు.

ఈ మంత్రాంగాన్ని యథాతథంగా ఉంచాలన్న మంత్రిమండలి ఉపసంఘం నిపారసును ప్రధాని ఆమోదించారని శ్రీ డే తెలుపగా సభలో హర్షధ్వానాలు రేగాయి.

తమ మంత్రాంగపు బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ డే పై సమాధానాన్ని తెలిపారు.

ఎడారి ప్రాంతాల బాగుపరచేందుకు కేంద్రబోర్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఎడారులను పెరుగనివ్వకుండా చేయడమేకాక వానిని సస్యశ్యామలము చేసి అభివృద్ధి పరచడానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగం ఒకబోర్డును ఏర్పరచాలని సూచించినదని ఈప్రతిపాదనను పానింగు కమీషను పరిశీలిస్తున్నదని నేడు వెల్లడి చేయబడింది.

రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ లందుగల ఎడారి ప్రాంతాల అభివృద్ధి పరచుటకు అతోధికముగా శ్రద్ధ తీసుకొనుటకై ఈబోర్డు స్థాపన ఉద్దేశింపబడినది. ఈ ఎడారులలో భూములు సేద్యయోగముచేసి ఈ ప్రాంతాలలో నివసించే దేశ ప్రజిమ్మరుల పునరావాసానికి ఈబోర్డు తోడ్పడుతుంది. ఇంకా ఎడారి ప్రాంతాలలో నీటి వనరుల అభివృద్ధి పరచడము ఉద్యోగావకాశాల కల్పించడము సాంఘిక సౌకర్యాల ఏవ గూర్చడముగూడా ఈ బోర్డు చూచే పనులలో ఉన్నాయి.

ఎడారి ప్రాంతాలలో ప్రతి 200 చదరపు మైళ్ళకు ఒకటి చొప్పున 12 వైర్‌లెటు ప్రాక్టర్ల ఏర్పరచేందుకు ప్లానింగు కమిషన్ ఆలోచిస్తున్నది. ప్రభుత్వము ఏర్పరచనున్న ఈబోర్డు ప్రధాన కార్యాలయం జోధ్‌పూరులో ఉంచబడే అవకాశము కలదు.

ప్రాంతీయభాషల్లో పాఠ్యగ్రంథాల ప్రచురణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఉన్నత విద్యాధ్యయన దశలలో హిందీ, ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చెయ్యడానికి కృషి ప్రారంభమైందనీ, విశ్వవిద్యాలయవిద్యాస్థాయిలో హిందీలోనూ, ఇతర ప్రాంతీయ భాషలలోనూ పామాణిక పాఠ్యగ్రంథాలను వ్రాయించి, అగ్రంథాలనూ, వాటి కాలాలకు అనువాదాలనూ ప్రచురించేందుకుగాను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఒక పథకము రూపొందించిందనీ. ఈ పథకము 1960 నుంచి అమలు జరుగుతున్నదనీ ఈవేళ లోకసభలో శ్రీ విశ్వనాథపాండే అడిగిన ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ తెలియ చేశారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి 1960 లోనే ఈపథకము విషయము వివిధ రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖలమంత్రులు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల దృష్టికి తీసుకొని వచ్చి విశ్వవిద్యాలయాల ద్వారానూ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వివిధ విద్యా సంస్థలద్వారానూ ఈపథకము అమలు జరపడానికి వారి సహకారము అభిలషించడము జరిగిందనీ, ఇంత వరకు బీహారు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాతు,పంజాబ్, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు అమోదించడము జరిగిందని కూడా కేంద్ర ఉపమంత్రి తెలియ చేశారు.

ఆయన మరో ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఈ పథకము చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలములో కూడా అమలు జరుగుతుందనీ ఇందు నిమిత్తం పూర్వముకంటె ఎక్కువగా నిధులు కేటాయించడము జరుగుతుందనీ అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం పని

ఇప్పటివరకు రు. 242.98 లక్షల వ్యయం

హైదరాబాదు, ఏప్రిల్ 7

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణము పని పాగిపోతున్నది. 1964-65 సంవత్సరానికై ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 1 కోటి ప్రత్యేకింపబడగా ఇందు 1965 ఫిబ్రవరి ఆఖరువరకు రు.80.20 లక్షలు ఖర్చుచేయబడింది.

1965 ఫిబ్రవరి వరకు ఈ ప్రాజెక్టు పని చేపట్టబడినప్పటినుండి అయిన ఖర్చు రు. 242.98 లక్షలు.

ఈ డామ్ స్థలంలో నిర్మింపవలసిన 948 స్టాఫ్ క్వార్టర్లలో 548 ఇప్పటివరకు నిర్మింపబడినవి. మిగతా 175 నిర్మాణంలో ఉన్నవి.

కాల్వల ప్రవేశకం మరియు అజమాయిషీకై పర్యవేక్షచవలసిన శాఖలిందు 1082 క్వార్టర్లు నిర్మించబడుతాయి. వీనిలో 182 ఇండ్ల నిర్మాణం చేపట్టబడినది.

త్వరలో పంచాయత్ రాజ్ మంత్రుల సమావేశం

సంతానం కమిటీ సిఫార్సుల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పంచాయతీరాజ్ సంస్థలలో ఎన్నికలు జరిపే విధానంపై సంతానం కమిటీ చేసిన సిఫార్సులను పరిశీలించడానికి త్వరలోనే రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రుల సమావేశం ఒకటిజరుగుతుందని నేడు లోకసభలో జాతీయాభివృద్ధి డిప్యూటీమంత్రి శ్రీ బి. యస్. మూర్తి చెల్లడించారు.

శ్రీ సర్దూపాండే ఇంకా ఇతరులకు సమాధానమిస్తూ సంతానంకమిటీచేసిన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినవని, ఆ ప్రభుత్వాల అభిప్రాయాలను కనుక్కొన్న తరువాతనే కేంద్ర ప్రభుత్వం ఆకమిటీసిఫార్సులపై ఎలాంటి చర్య తీసుకోవాలో నిర్ణయిస్తుందని శ్రీ మూర్తి అన్నారు.

ఈకమిటీ గ్రామపంచాయతీల జిల్లా పరిషత్‌ల వ్యవస్థీకరణ గురించి, వాటి ఎన్నికల పద్ధతి - కాలం గురించి సిఫార్సులు చేసింది

శ్రీ కపూర్‌సింగ్‌కు సమాధానమిస్తూ జాతీయాభివృద్ధి మంత్రి శ్రీ యస్. కె. డే పంచాయతీరాజ్ సంస్థలలో నిధుల గురించి శ్రీ ఖన్నా అధ్యక్షతన ఆడిటర్ల జట్టువొకటి సిఫార్సులు చేసిందని, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తూ వుందని లోకసభలో చెప్పారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లకు ప్రోత్సాహం

ఒక్కొక్కరికి రు. 10 చొప్పున ఇవ్వనిర్ణయం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొన్న ప్రతివ్యక్తికి పదిరూపాయలచొప్పున ఇవ్వటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని వివరమయిన పథకము తయారవుతుందని ప్రజారోగ్యశాఖ డైరెక్టరు శ్రీ గులాంఅహ్మదు నిన్న తెలియచేశారు.

ప్రోత్సాహం యిచ్చే ఉద్దేశంతోనే ఈ విధానం తలపెట్టబడిందని ఆయన తెలియచేశారు.

మద్రాసు రాష్ట్రంలో ఇలా ఆపరేషన్‌లు చేయించుకున్న వారికి 25 రూపాయలు ఇస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఆపరేషన్ చేసిన ప్రయివేటు డాక్టర్లకు పదేసి రూపాయలు ఇవ్వటానికి ప్రభుత్వం నిశ్చయించిందన్న విషయం మొన్న శాసనసభలో వైద్యశాఖ మంత్రి తెలియచేశారు.

ప్రతిజిల్లాకు ఒక సంచారక ఆపరేషన్ యూనిట్ ను నెలకొల్పటానికి కూడా నిర్ణయం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఇలాంటివి ఆరు యూనిట్లు ఆంధ్రలో పనిచేస్తున్నాయి.

జిల్లా కుటుంబ నియంత్రణ కేంద్రాలలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మా కుటుంబ నియంత్రణ స్టాపు యెక్కువ చేయబడుతుందని కూడా చెప్పారు.

కుటుంబ నియంత్రణకు 1965-66 లో 48 లక్షల రూపాయలు ఖర్చుచేయబడుతాయి.

శివసాగర్‌కు తుఫాను తాకిడి

6 గురి, మృతి గాయాలు

షిల్లాంగ్, ఏప్రిల్ 7

ఈనెల మొదటితేదీన శివసాగర్ పట్టణం తుఫానుతాకిడికి గురికాగా ఆరుగురు చనిపోయారు; నూరుమంది గాయపడినారు. గాయపడినవారిలో 98 మందికి ఆస్పత్రిలో చికిత్స చేయబడింది. ఆస్తినష్టం ఎంతో ఇంకా మదింపుచేయబడలేదు.

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర శుద్ధ సప్తమి రా 7-12 ఆర్ద్రా రా 8-40 ఉ శేష 7-28 వరకు వాసంతిపూజ (శాలివాహన శకము॥ 18-1-1887) 8-4-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8-4-1965 గురువారము

పురపాలక సంఘము గమనించవలసిన సంగతులు

—౦౦—

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పురపాలక (మునిసిపల్) పరిస్థితులను గురించి రాష్ట్ర ప్రభుత్వము అసంతృప్తిని ప్రకటించినట్లు తెలియుచున్నది; హైదరాబాద్ పురపాలక సంఘము 1962,63, 1963-64 సంవత్సరాలయందు నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించిన తరువాతనే రాష్ట్ర ప్రభుత్వము తన అసంతృప్తిని వెల్లడించినదని స్పష్టమగుచున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పురపాలక పరిస్థితులను గురించి ఒక అభిప్రాయమును ప్రకటించడానికి కవిలెకట్టలను, నివేదికలను పరిశీలించవలసిన అవసరము లేదు; జంటనగరాల స్వరూపము స్పష్టముగా మన కళ్ళకు కనుపించుచున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల పురపాలక పరిస్థితులను గూర్చి రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన అసంతృప్తి సమంజసమైనదనుటలో ఎంతమాత్రమునుసందేహం లేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల వీధులు, రోడ్లు, ఆరోగ్యము, మురికివేటలు మొదలయిన అంశాలమీద మేము యింతకుముందు యెన్నో పర్యాయాలు మాఅభిప్రాయాలను ప్రకటించినాము; యెందరు యెన్నిమారులు విమర్శించినప్పటికిని జంట నగరాల పురపాలక సంఘము మాత్రము యింకను తన చారిలోనే తాను నడువదలచినట్లున్నది. మహిళా కళాశాల ముందు నుండి గౌలీగూడకు వెళే రోడ్డువలె పురపాలక సంఘము పయనించుచున్న మార్గము గూడ పగుళ్లువారి బొందలతో,గుంటలతో, ప్రమాదకరముగా నున్నది.

ఈ విషయము పురపాలక సంఘము యెంత తొందరగా గమనించితే అంత మంచిది. హైదరాబాదు, సికింద్రాబాదు మునిసిపల్ పరిహద్దులు రోజురోజుకు శరవేగముతో విస్తరించుచున్నవి; యీ విస్తరణతోపాటు పురపాలక సమస్యలు సయితము యెక్కువగుచున్నవి ఈ సమస్యలు యిప్పటికే క్లిష్టముగా నున్నవి, యీసమస్యలను యెప్పటికప్పుడు పరిష్కరించుకొనకపోయిపోచో యివి మరింత తీవ్రముగా తయారయి పరిస్థితులు చేతులు దాటి పోగలవు

మురికి తో కంపుకొట్టుచున్న చిన్నచిన్న సందులు యింకను సందులుగానే ఉన్నవి; యీ సందులతో పాటు మురికివేటలు యింకను విషమ గ్రంథులుగానే మిగిలియున్నవి. పాత మురికివేటలు విస్తరించుచున్నవి. కొత్త మురికివేటలు రూపుదాల్చుచున్నవి; మన పురపాలక సంఘము యాజమాన్యాన క్షీఘముగా అభివృద్ధి చెందుచున్నవి ఒక్క మురికివేటలే! మురికివేటలు జంట నగరాల ప్రజల ఆరోగ్యానికి భంగము కలిగించుచున్నవను విషయాన్ని ప్రజారోగ్య శాఖవారైనా గుర్తించడము మంచిది.

జంట నగరాల ఆరోగ్యము, అందము గడచిన పది సంవత్సరాల నుండి పాడయిపోతున్నవన్న సంగతి అందరికిని తెలిసినదే; అన్నిటివలెనే జంటనగరాల పురపాలక సంఘముగూడ వెనుకటివలె సమర్థతతో, శ్రద్ధతో పనిచేయడము లేదు. వెనుకట వేయించిన రోడ్లన్నీ చెడిపోయినవి; వీధుల అందము తగ్గిపోవుచున్నది. బజార్లలో రోగులు, బిచ్చగాళ్ళు యిష్టమువచ్చినట్లు తిరుగడము జరుగుచున్నది ఎండకాలము రాగానే నీటి యెద్దడి మరొక సమస్య; జంట నగరాలలోని చాలమంది ప్రజలకు, చాల ప్రాంతాలకు తగినంత మంచి నీరు లభ్యముకాదు. బొంబాయి వంటి నగరాలలోవలె మన పురపాలక సంఘము గృహ వసతి, విద్య, ఆరోగ్య సదుపాయాల వంటి పెద్ద సమస్యలమీద దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరము లేదు; యెందుకంటె యివి మన పురపాలక సంఘానికి జటిలమైన సమస్యలే! కనీసము వేసినరోడ్లను బాగు చేయించడము, సందుగొందులను శుభ్ర పరచడము, కూరగాయల దుకాణాలను శుభ్రముగా నుంచడము, బిచ్చగాళ్ళను తొలగించడము వంటి చిన్నచిన్న పనులనైనా సమర్థవంతముగా నిర్వహించినచో ప్రజలు పురపాలక సంఘానికి కృతజ్ఞతలు తెలుపగలరు. అత్యున్నతమైన అధికార స్థానాలలో ఉన్నవారు అతిథులుగా మన జంట నగరాలకు వచ్చినప్పుడు యేదో వొక రోడ్డును శ్రద్ధగా ఊడ్చి నీళ్లు చల్లించినంత మాత్రాన మన పురపాలక సమస్యలు పరిష్కారము కావు.

రామగుండం ధర్మల్ విద్యుత్ కేంద్రం

నిర్మాణంగూర్చి త్వరలో ఒప్పందంపై సంతకాలు

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 7

రామగుండములో డాక్టర్ ధర్మ తేజ నిర్మించి ఇస్తానన్న 200 మెగావాట్ల ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రము గురించి రొలదిరోజుల్లోనే సంతకాలు జరుగుతాయని, ఈ పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందని పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి ఢిల్లీనుంచివచ్చినఅనంతరమునిన్న పత్రికా విలేఖరులకు తెలియ చేశారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన 8 రోజులోగా ఈ కేంద్రాన్ని నిర్మించి ఇస్తారు. దానికయిన సొమ్మును ప్రభుత్వము 12 సమాన వాయిదాల్లో తీరుస్తుంది.

నాగార్జునసాగర్‌కు ఈ సంవత్సరంలో మామూలుగా చేసే కేటాయింపు కన్నా కొమ్మిరికోట్లు అదనముగా కేంద్రము సహాయము చేయటం విషయమైకూడా ఎటువంటి అనుమానం ఉండాల్సిన పనిలేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టును ప్రభుత్వ నిర్మాణశాఖయే స్వయంగా చేపడుతుందని, దానివిషయములో యేర్పడిన ఇబ్బందులుకూడా తొలగి పోయాయని మంత్రి చెప్పారు.

లెఫ్టినెంట్ జనరల్ మోతీసాగర్‌కు కొత్త పదవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

సైనిక దళాల ఉపప్రధాని లెఫ్టినెంట్ జనరల్ మోతీసాగర్ దక్షిణ మండలం సర్వ సైన్యాధికారి పదవిని రేపు స్వీకరిస్తున్నారు. ఈ పదవిలో ఉన్నటువంటి లెఫ్టినెంట్ జనరల్ యస్. పి. పేన్ శలవుపై వెళ్తున్నారు. వలవ అనంతరం వారు పదవి విరమణ చేస్తారు.

జపాన్‌లో భారత రాయబారి

టోకియో, ఏప్రిల్ 7

జపాన్‌కు భారత రాయబారిగా నియమింపబడిన బద్రుద్దీన్ తయాబ్జీ ఈవేళ తన అధికార పత్రాలను జపాన్ చక్రవర్తి హిరోహిటోకు సమర్పించారు.

వ్యవసాయ మండలముగా నిజామాబాద్ జిల్లాప్రాధాన్యం

రుద్రూరు పరిశోధనా కేంద్రం ప్రయోజనం: బొప్పాస్‌పల్లి కేంద్రం దుస్థితి

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాదు, ఏప్రిల్ 7

చందూరు గ్రామ పంచాయతీ పరిపాలనకుముందు చాల వెనుకబడి ఉండెను. గ్రామములో ఎక్కువ మంది ధనవంతులు లేకున్నా, గ్రామస్థులంతా గ్రామాభివృద్ధికై కృషి చేసి తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా రూపొందించారు. ఈ గ్రామ జనాభా 2 వేలన్నరకన్నది. పంచాత్ పన్నులు ఇతరాదాయముల వల్ల 9 వేల రూపాయలు వస్తాయి. గ్రామం అభివృద్ధి పట్ల పంచాయత్ సభ్యులు, గ్రామ పెద్దలు స్వయముగా పడుము బిగించి కార్యరంగములో ప్రవేశిస్తున్నందు న గ్రామీణులందరు ఐకమత్యముతో చేయూత నిస్తున్నారు. గ్రామములో హరిజనులుకూడ తోటివారితోపాటు జీవనం గడపగలుగుతున్నారు. వీరికి గ్రామస్థులందరికి లభించే సౌకర్యాలన్నీ లభిస్తున్నాయి. ఈగ్రామంలో అస్పృశ్యత పూర్తిగా తొలగినట్టే తెలుస్తున్నది.

హరిజన కుటుంబాలు 40మాత్రమే ఉన్నాయి. ఇద్దరు హరిజన కాపురుషులు మాత్రమే బడికి వెళ్లుతున్నారు. వ్యవసాయాభివృద్ధి పట్ల అధికారులు తగు శ్రద్ధ చూపటములేదనీ ఎరువులు అవసరము ఉన్నప్పుడు దొరకడము లేదనీ కూడ అక్కడిరైతులు చెప్పారు.

గ్రామాభివృద్ధి పట్ల సర్పంచు శ్రీ సాయిగౌడు, జాన్పేడ సమితి అధ్యక్షులు శ్రీ వార్లలింగయ్య నిర్విరామ కృషి సలుపుచున్నట్లు కనిపించినది.

గ్రామంలో ఇండ్ల పన్నులు నూటికి 99 పాళ్లు వసూలు చేయబడినవి. యీ గ్రామంలో 16 మంచి నీటి బావులు ఉన్నాయి. వచ్చే సంవత్సరము మంచి నీటి సరఫరా స్కీము అమలులో పెట్టుటకు నిర్ణయించారు. గ్రామములో పార్టీలు, కక్షలు లేవు. గ్రామములో ఉన్నత పాఠశాల ఉన్నది. ఈ పాఠశాల భవనము నిర్మించుటకు 5 వేల రూపాయలు జిల్లాపరిషత్తుకు ఇచ్చారు. భవనము తయారు కావడానికి 50 వేలు ఖర్చు అవుతుంది. పాఠశాలలో ప్రధానమైనసబ్జెక్టులుకుపాధ్యాయులు లేరు. నిర్బంధవిద్యాపథకమునుగురించి గ్రామములో తగురీతిప్రచారముచేయబడలేదు. దాదాపు గ్రామ జనాభాలో కలలో 80 శాతమువరకు బడికి వస్తు ఉన్నారు. ఆదర్శ గ్రామస్థితియే ఇలా ఉంటే ఇతర గ్రామాల స్థితి ఎలా ఉంటున్నదో? ఇక్కడ ఒక సివిల్ ఆసుపత్రి చాల అవసరము. దాదాపు 10 మయిళ్ళ వరకు వయిద్య సదుపాయములేవు. ప్రభుత్వము ఆసుపత్రి నిర్మించేట్లయితే గ్రామస్తులు 10ఎకరాల భూమి అన్ని విధముల సౌకర్యములు ఇచ్చుటకు తయారుగా ఉన్నారని తెలుస్తున్నది. గ్రామమహిళా మండలి తగు రీతులు కృషిచేస్తు ఉన్నది. యువజన క్లబ్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు అప్పుడప్పుడు నిర్వహించబడుతున్నాయి ఈగ్రామం క్రింద మొత్తం 4194 ఎకరాలలో వరి 1251 ఎకరాలు, చెరకు 8వందల ఎకరాలు సాగుచేయబడుతున్నది. పంచాయత్ ఘర్ కట్టుకు 11వేల రూపాయలు గ్రామ మే భరించుకొంటున్నది.

జిల్లా పత్రికా విలేఖరుల ఈపర్యటన నిజామాబాద్ జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ పజ్జన్‌సింగ్ ఆధ్వర్యమున రెండురోజులు జరిగింది. జిల్లా పంచాయత్ ఆఫీసర్ శ్రీ వెంకటపతిరాజు కూడ పర్యటనలో వెంట ఉన్నారు.

రుద్రూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం

నిజాంసాగర్ ఆయకట్టు వ్యవసాయాభివృద్ధికొరకు భూసారు సమస్యలను పరిష్కరించుటకు రుద్రూరు పరిశోధన కేంద్రము 1961-62 లో నెలకొల్పబడినది. ఈ కేంద్ర విస్తీర్ణం 186 ఎకరములు. ఇందులో 160 ఎకరములు మాగాణి ఉన్నది.

ఈ కేంద్రంలో చెరకు, వరి, చేరు సెనగ, ప్రత్తి, కొబ్బరి, కూరగాయలు ఇతర పంట అభివృద్ధిచేయుటకు పరిశోధనలు జరుపుతున్నారు.

నిజాంసాగర్ క్రింద తెల్కా, రేగడి రెండు రకాల భూములుఉన్నాయి. తెలంగాణములో నిజామాబాద్, హైదరాబాద్, మెదక్ జిల్లాలలో సాలీనా 55 వేల ఎకరాలచెరకు సాగు అవుతున్నది. దీనిలో నిజామాబాద్ జిల్లాలో 40వేల చెరకు సాగవుతున్నది.

ఇంతవరకు ఇక్కడి చెరకు పరిశోధనా కేంద్రంలో మొత్తం 932 రకముల చెరకుగురించి పరిశోధనచేయగా వాల్గురకాలు అభివృద్ధి నిస్తుమని నిర్ధారణ అయినది. అవి కొ 467, కొ 527, కొ 775, కొ 419. చివరిరకంమాత్రం తెలంగాణములో 80 శాతము వరకు సాగుచేయుచున్నారు.

ఇటీవల జరిగిన పరిశోధన మూలముగా కొ 688, కొ 787, కొ 975 ఈ ప్రాంతమునకు అనువైనవిగా కనుగొనబడినవి.

నిజామాబాద్ జిల్లాలో పరిమంట విస్తీర్ణము 8లక్షల 20వేల ఎకరములు నిజాంసాగర్ ఆయకట్టుక్రింద లక్ష 60 వేల ఎకరాలు సాగు అవుతూఉన్నది. వరి రకములపై పరిశోధనజరిపి కొన్ని కొత్తరకములు కనుగొన్నారు.

1. ఆర్.డి.ఆర్. రుద్రూర్ (అక్కుళ్ళు) 165 దినములలో పంట పండును. తడి అప్పుడప్పుడు తక్కువయినా పంటలో తరుగుఉండదు.

2. ఆర్.డి.ఆర్. (రాజగర్డిల్) పందదినములలో పంటవచ్చును. చెరువు ఆయకట్టులక్రింద కాపీలో పండించుటకు ఈ రకముచాలా అనువైనదిగా పంటఅధికముగా పండును.

3. ఆర్.డి.ఆర్. (రాజగర్డిల్) నూటఇరువై దినములలో పండును.

తోటలు: నిజాంసాగర్ ఆయకట్టు క్రింద ఫలవృక్షములు, కూరగాయలు పండించుటకు పరిశోధన జరుపబడుతున్నది. నీటి మట్టంపైఉన్న చోట్లసపోటా మాత్రము బాగాపండునట్లు ఋజువైనది. అరటి, జామ, మామిడి, పనస, తీడి మొదలగు ఫలజాతులు పేరు సమీపమున నీరు నిలువకుండా మురుగు కాలువలు తీసిన లాభసాటిగ పెంచవచ్చును. నిమ్మతోట కూడా పెంచవచ్చును. మామిడి బేనిషాన్, దసరి, మల్గోబా రకములు ఇచ్చట బాగా పండుటకు భూమి అనువుగా ఉన్నది.

ప్రత్తి పెంచే పరిశోధన

సాలీనా 6వేల 5వందల మేలురకపు ఫలజాతుల మొక్కలు ఈ కేంద్రము నుంచి రైతులకు సరఫరా చేయబడుతున్నవి. కొబ్బరిచెలక భూములలోను నీటిపారుదల జాగుగా ఉన్న ప్రదేశములో ఎక్కువగా పెరుగును. ప్రత్తి మాగాణి భూములందు పండించుటకు పరిశోధన జరుపుతున్నారు. ఒకే ఒక చెట్టునుంచి నాలుగు రకముల ఫలములను పండిస్తున్నారు. ఈ చెట్టు నకు మోసాంబి, సంతరా, పుఱుసు నిమ్మ, బ్రెజిలియన్‌లను నాలుగు రకముల పండ్లు తయారు చేయబడుతున్నాయి. ఈ కేంద్రములో పరిశోధింపబడుతున్న పవిన పద్ధతులను ప్రచారము చేయుటకు ప్రభుత్వము తలపెట్టాలి. చెరకు వ్యవసాయాల ప్రత్యేకాధికారి శ్రీ కృష్ణమూర్తి, సూపరిన్‌టెండెంట్ శ్రీ శాస్త్రి రుద్రూరు ఫారమును గురించి అన్ని విశేషాలూ విశేషజ్ఞులకు వివరించారు.

బొప్పాస్‌పల్లి విత్తనాల కేంద్రం

జాన్సన్ వాడ తాలూకాలో బొప్పాస్‌పల్లి అను విత్తనాల కేంద్రం ప్రభుత్వము 1957-58లో నెలకొల్పినది. ఈ పరిశోధన కేంద్రము క్రిందదాదాపు 2 వందల ఎకరాలు భూమి ఉన్నది. ఈ ప్రాంతము అంతా అడవి ప్రదేశము. భద్రత తక్కువ ఈక్షేత్రం నెలకొలిపి దాదాపు 8 సంవత్సరములు అయినది. కాని అభివృద్ధి అంతగా అగుపడుటలేదు. ఇక్కడ పనిచేయు వాళ్ళకు సౌకర్యాలు అసలు లేనేలేవు.

సరిపడునంత నీళ్ళుంటికూడా లేదు. ప్రభుత్వం ఈపరిశోధనా కేంద్రముపై శీతకన్ను వేస్తున్నట్లనిపిస్తుంది. ఇక్కడ కార్మికుల యిబ్బంది కూడ మెండుగా ఉన్నది. చుట్టుప్రక్కల వ్యవసాయ పనులు అయిన తదుపరి ఇక్కడి పనులకు వారు వస్తుంటారు. లంబాడీలు ఎక్కువమంది కూలీలుగా పని చేస్తున్నారు, ఇక్కడ విద్య వైద్య సదుపాయాలు లేవు. ఈ ఇబ్బందుల నన్నిటిని తొలగించి రైతులకు ఈ పరిశోధనా కేంద్రమువలన లాభము కలుగునట్లు ప్రభుత్వం చూడకుంటే ఈ కేంద్రంపై జరిపేవ్యయంవృథాఅనితోచకమానదు

మదునూరు సమితి

నిజామాబాద్ జిల్లాలో ఉన్న మదునూరు పంచాయతిసమితిఇతరసమితులకన్న వెనుకబడిఉన్నది. ఈ సమితిలోని బిచుకుందా, జుక్కల్ రెవిన్యూ సర్కిల్సు 1956 లో బాన్‌దేడ్ జిల్లాలోని దేగులూరు తాలూకానుంచి నిజామాబాద్ జిల్లాలో కలిపినారు. ఈసమితిలో నిబ్బంది కొరత ఎల్లప్పుడు ఉంటున్నది. జిల్లా అధికారులు సమితిసమావేశాలకు హాజరుకారనీ, అభివృద్ధి పనులపట్ల చిన్నచూపుచూస్తుంటారనీ,పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ రాంనాథ్‌తమైనవారు తెలియజేశారు.

వ్యవసాయము అభివృద్ధి పట్ల జిల్లా అధికారులు శ్రద్ధ చూపటములేదనీ, క్రిమిసంహారక బోషధాలు, ఎరువులు సరిగా సప్లయిచేయడములేదనీ స్పష్టమవుతున్నది. రోడ్లువేసే నిమిత్తము స్వాధీనం చేసుకొంటున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని శ్రీ తమ్మెవార్ తెలిపారు. జిల్లాజర్నలిస్టులు ఈ పర్యటన సందర్భముగా నిజాంసాగర్ కాలాసుప్రాజెక్టులను కూడా సందర్శించారు.

రాగి-నికెల్, సీసం, లోహములపై పెద్దపెట్టున అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

రాగి, నికెల్, సీసము, తుత్తునాగములాంటి ప్రధాన ఖనిజముల కనుగొనేందుకు ఈ సంవత్సరం వర్షాకాలం దాటిన తర్వాత పెద్దపెట్టున అన్వేషణా కార్యక్రమం చేపట్టబడుతుంది. గనులు ఖనిజముల శాఖ చేపట్టే ఈ కార్యక్రమంపై రు. 15 కోట్లు ఖర్చు అవుతుంది.

రాజస్థాన్‌లోని అలావరి ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలోని తూర్పు భాగం బిహార్‌లోని మైకగనులు మరియు రాంచీపీఠ భూమి ప్రాంతంలో ప్రాథమికంగా ఈ ఖనిజాలపై సర్వే జరుగుతుంది. మనదేశంలో ఖనిజాలు దొరికే ఈ మూడు వాల్గు ప్రదేశాలలో 90 వేల మైళ్ళ పొడవునా జరిగే ఈ అన్వేషణా కార్యక్రమం ప్రోత్సాహకర ఫలితాల ఇవ్వవచ్చని ఆశింపబడుతున్నది. ముప్పది నెలలలోగా పూర్తిచేయబడే ఈ సర్వే కార్యక్రమం విమానాలు మరియు ఆధునిక యంత్ర సామాగ్రితో జరుపబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా తూర్పు భాగంనుండి కర్నూలు గుంటూరు నెల్లూరు జిల్లాలకు గూడా రాగి సీసం గనుల పొరలు వ్యాపించి ఉన్నాయని ప్రతీతి.

బావిలో ఎండ్రిన్ కలిపిన ప్రబుద్ధులు!

మధిర, ఏప్రిల్ 7

మధిర తాలూకా తిమరం గ్రామములో గ్రామ మునసబు బావిలో గత వారంలో ఎవరో ఎండ్రిన్ కలిపారు.

ఎవరు అనేటి ఉపయోగించక ముందే ఈవిషయాన్ని అక్కడ పని చేసేవారు కనిపెట్టారు.

మధిర సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మురళీధరరావు ఈవిషయమై దర్యాప్తు చేస్తున్నారు.

(మా. వి.)

ఆర్మూరు పంచాయత్ కమిటీ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఆర్మూర్, ఏప్రిల్ 7

ఆర్మూరు పంచాయత్ కమిటీ అధ్యక్షులు శ్రీ దేవిదాస్‌శర్మపై అవిశ్వాస నిర్మాణపత్రము కలెక్టరుకు ఇచ్చారు. ఈ కమిటీ యొక్క మొత్తం 15మంది సభ్యులలో 8మంది సభ్యులు దీనిపై సంతకాలు చేశారని తెలుస్తున్నది.

ఈ నెల 9వతేదీ రివెన్యూడివిజనల్ ఆఫీసర్ అధ్యక్షతన పంచాయత్ సభ్యుల సమావేశము జరిగి అవిశ్వాస తీర్మానముపై చర్చ జరగనున్నదని తెలుస్తున్నది.

వికలాంగుల చక్రాల కుర్చీలపై లగేజి రద్దు

బొంబాయి, ఏప్రిల్ 7

వికలాంగులు ఉపయోగించే చక్రాల కుర్చీలకు వేరే లగేజి చేయబడదని రైల్వేబోర్డు నిర్ణయించినట్లు వికలాంగుల సంస్థవారు చేసిన ప్రకటన వల్ల తెలుస్తుంది.

అయితే ఈచక్రాల కుర్చీలు రయిలులో స్థలం ఆక్రమించకుండా మడత పెట్టడానికి వీలైనవిగా వుండాలి.

ఈసదుపాయం వెంటనే అమలులోకి వస్తుంది.

వేమూరు ఉపఎన్నికకు ఐదు నామినేషన్‌లు

తెనాలి, ఏప్రిల్ 7

వేమూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు జరుగవలసిఉన్న ఉపఎన్నికలో పోటీచేయడానికై ఒక కాంగ్రెసు అభ్యర్థి, ఇరువురు స్వతంత్రులు, ఇరువురు మితవాద కమ్యూనిస్టులు నిన్న నామినేషన్‌లు దాఖలు చేశారు. శ్రీ కల్లూరి చంద్రమౌళి రాజీనామావల్ల ఈ ఉపఎన్నిక అవసరమైంది.

మే 2వ తేదీన ఉపఎన్నిక జరుగుతుంది.

అభ్యర్థిప్రకటనాలు దాఖలుచేసినవారు శ్రీ శరణురామస్వామిచౌదరి (కాం), శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు, శ్రీ ఎలవర్తి సూర్యనారాయణ (స్వతంత్ర), శ్రీ జి. జోసెఫ్, శ్రీ చవాకుల విరయ్య (మితవాద కమ్యూనిస్టులు).

చినరావూరు మురికివేటల నిర్మూలన పథకం

తెనాలిలోని చినరావూరు మురికివేట నిర్మూలన పథకం క్రింద 158 గృహాల నిర్మాణానికి రోడ్లు వేయడానికి అనువుగా 2 లక్షల 62వేల రూపాయలు మంజూరయింది. మున్సిపాల్టీ తరపున కూడా 81 ఇండ్లు నిర్మాణానికి తలపెట్టబడింది. దీనికై స్వాధీనపరుచుకోబడిన స్థలంలో పల్లాన్ని సరంతుచేసే నిమిత్తం స్పెషలాఫీసర్ శ్రీ ఎస్. ఎం. మురుగజా మరో రూ. 17700 మంజూరు చేశారు.

టీచర్లకు పింఛన్లు

మద్రాసులోవలె రిటైర్మెంటు తేదీతో సంబంధంలేకుండా టీచర్లందరికీ పింఛన్లు ప్రభుత్వమంజూరుచేయాలని కోరుతూ ఒక మెమోరాండము రాష్ట్ర మున్సిపాల్టీ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు అందచేయబడింది.

నిన్న తెనాలిపురపాలక రిటైర్డు టీచర్ల సంఘ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని ఆలోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

కొత్తరకం టైప్‌రైటర్

లండన్, ఏప్రిల్ 7

బ్రిస్టల్‌లోని ఇంపీరియల్ టైప్‌రైటర్ కంపెనీ తయారు చేస్తున్న రెండు యూనిట్ల కొత్తరకం టైప్‌రైటర్ వాస్తవానికి రెండు టైప్‌రైటర్లుండే ఒకే ఒక టైప్‌రైటర్.

ఎడమవైపు యూనిట్‌లో మామూలు కీబోర్డు ఉంటుంది. రెండవవైపు యూనిట్‌లో అరబిక్ పరిభాషలకు సంబంధించిన ప్రత్యేక సంకేతాలూ గుర్తులూ ఉంటవి.

కొండపల్లి ప్రాంతములో కోమైట్ నిక్షేపాలు

సర్వే జరిపించాలని కృష్ణా జిల్లా పరిషత్తు అభ్యర్థన

మచిలీపట్నం, ఏప్రిల్ 7

ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 200 మంది స్వర్ణకారులకు సహాయం అందజేసి 18 పారిశ్రామిక సహకార సంఘాల్ని ఏర్పాటుచేయించడానికై కృష్ణా జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సోమవారంనాడు సమావేశమై 2 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

కొండపల్లి ప్రాంతంలో కోమైట్ నిక్షేపాలు గురించి సర్వే జరిపించడానికి గాను తూర్పు కృష్ణా మండలానికి ఉద్దేశించి మచిలీపట్నం కేంద్రస్థానంగా ఒక అసిస్టెంట్ పరిశ్రమల డైరెక్టర్‌ను నియమించాలని జిల్లా పరిషత్తు ప్రభుత్వాన్ని కోరింది.

1964 - 65 లో విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల నిమిత్త జిల్లాపరిషత్తు స్థాయీ సంఘం రు. 5718888 లు మంజూరు చేసింది కూడా.

ఇండియాకు ఆయుధ సహాయం

రష్యాచే అయూబ్ ఆహ్వానతో సి వేత

మాస్కో, ఏప్రిల్ 7

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇక్కడ రష్యా వాయకులతో జరిపిన చర్చలలో భారతదేశానికి ఆయుధ సహాయాన్ని నిలిపి వేయటానికి రష్యానిరాకరించిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియుచున్నది.

కాశ్మీర్ వివాద విషయంలో కూడ భారతదేశ వాదాన్నే రష్యా వాయకులు బలపరిచినట్లు తెలియుచున్నది.

సుచాసింగ్ అప్పగింత వ్యవహారం

నేపాల్ ప్రభుత్వం సహాయకంగా పనిచేస్తున్నదని సర్దార్ స్వర్ణసింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కైరాన్ హత్య కేసులో ప్రధాన నిందితుడుగా భావించబడుతున్న సుచాసింగ్‌ను నేపాల్ నుండి బహిష్కరించి భారత ప్రభుత్వ స్వాధీనంచేసే విషయమై నేపాల్ ప్రభుత్వ పూ

వివిధ అమెరికన్ కళాశాలలు- డా॥ శ్రీదేవి సందర్శన

అక్స్‌ఫర్డు (ఓహైయో), ఏప్రిల్ 7

హైదరాబాదు స్త్రీల కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు శ్రీమతి శ్రీదేవి ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. అమెరికా-ఇండియా స్త్రీల కళాశాలల సంబంధాల కార్యక్రమము క్రింద అమెరికా వెళ్ళిన డాక్టరు శ్రీదేవి 18 అమెరికన్ కళాశాలలు సందర్శిస్తారు. బెంగుళూరులోని మహారాణి స్త్రీల కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి హెచ్. ఎం. పార్వతమ్మ కూడా ఇదే కార్యక్రమంక్రింద ప్రస్తుతం పర్యటిస్తున్నారు. వీరిద్దరు మొదట అక్స్‌ఫర్డు (ఓహైయో)లోని వెస్టన్ మహిళా కళాశాల సందర్శించారు. అప్పటినుంచి అయిదు వారాలపాటు వీరు అమెరికాలో వివిధ విద్యాసంస్థలు సందర్శిస్తున్నారు. గత సంవత్సరము మూడు అమెరికన్ కళాశాలల నిర్వాహకులు ఇండియాలో ఇదే కార్యక్రమము క్రింద పర్యటించారు.

ఈవారులేళ్ళ వినిమయ కార్యక్రమానికి అధ్యక్షులూ. రాండాల్ఫ్ మెకాన్ స్త్రీల కళాశాల ప్రెసిడెంట్ నగు డాక్టర్ విలియం ఎఫ్. క్విలాన్ చెప్పిన దానినిబట్టి, ఇండియా, అమెరికా విద్యాబోధన కార్యక్రమాలను మరింత పటిష్ఠం చేసుకోటానికీ, ఈ రెండు దేశాల ప్రజలమధ్య స్నేహ సద్భావాలు పెంపొందించటానికీ ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

ఈకార్యక్రమం ప్రారంభమయి ఒక ఏడాది నిండి, రెండవ సంవత్సరము జరుగుతున్నది. ఈ వినిమయ కార్యక్రమములో ఇంకా మద్రాసులో ప్రస్టీయన్ స్త్రీల కళాశాల, క్వీన్ మేరీస్ కాలేజి, ఢిల్లీలోని ఇంద్రప్రస్థ కళాశాల, లఖ్నోలోని ఇజాబెలా థాబరన్ కళాశాల కూడా పాల్గొంటున్నాయి.

డాక్టరు శ్రీదేవి, శ్రీమతి పార్వతమ్మ అమెరికాలో కళాశాల నిర్వాహకులను, అధ్యాపకులను విద్యార్థులను కలుసుకొంటున్నారు. వెస్టన్ కళాశాలలో అధ్యాపకులకు, విద్యార్థులకు మధ్య తాము చూచిన సన్నిహిత సంబంధాలను గురించి ఈవిద్యా వేత్తలిద్దరూ ప్రస్తావించారు. ఒక చిన్న, ప్రయివేటు విద్యా సంస్థఅగు ఈకళాశాల స్వతంత్రంగా తన విద్యాబోధనను, పాఠ్యక్రమాన్ని చేసుకొంటున్నదన్నారు.

ఈకార్యక్రమంలో పాల్గొంటున్న అమెరికన్ కాలేజీలు ఇవి: పస్స్‌ఫ్లాట్ కళాశాల (జార్జియా), బెర్నార్డు కళాశాల (న్యూయార్కు), బెనెట్ కళాశాల (ఉత్తర కెరొలైనా), గిషర్ కళాశాల, కనెక్టికట్ (మేరిలెండ్), మేరి బాల్డిన్ కళాశాల (వర్జీనియా), మౌంట్ హాల్యోక్ కళాశాల, (మేసచుసెట్స్), క్వీన్స్ కళాశాల (ఉత్తర కెరొలైనా), రాండాల్ఫ్ మెకాన్ కళాశాల (వర్జీనియా), స్వీట్ బ్రైర్ కళాశాల (వర్జీనియా), వెస్టన్ కళాశాల (ఓహైయో), వీట్ కళాశాల (మేసచుసెట్స్).

అధికార భాషాసమస్య:

మంత్రివర్గ ఉపసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

హిందీయేతర రాష్ట్రాల వారికి స్వర్గీయ నెహ్రూఇచ్చినటువంటివాగ్దానాలు దృష్టిలోఉంచుకొని అధికారభాషా చట్టానికి సవరణలు సూచించేందుకు ఏర్పాటు చేయబడినటువంటి మంత్రివర్గ ఉపసంఘం నిన్న తొలిసమావేశం జరిపింది.

దేశీయాంగకార్యదర్శి శ్రీ జి. యల్. నందా అధ్యక్షతన జరిగినసమావేశంలో ఈ ఉపసంఘ ఇతర సభ్యులు శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ సత్యనారాయణసిన్హా, శ్రీ అశోక్ సేన్, శ్రీ దాగ్లా, శ్రీ మహావీర్ త్యాగి పాల్గొన్నారు.

ఇంతవరకు కలుగుతున్న అంశాల ఆధారంతో వీరు తమచర్చలు జరిపారనీ, అయితే ఒకనిర్ణయానికి మాత్రం రాలేదనీ తెలుస్తున్నది.

14 మంది భారత సైనికుల హజ్ యాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

మధ్య ఆసియాలో ఉన్నటువంటి, సమితి అత్యవసర పటాలంలో పనిచేస్తూ భారత సైనిక బృంద సభ్యులలో 14 మంది మహమ్మదీయ సైనికులు హజ్ యాత్రకు వెళ్ళారు.

వైమానికదళ విమాన ప్రమాదంపై దర్యాప్తుకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఈశాన్య ప్రాంతములో ఒకవైమానిక ఉద్యోగి గాయపడడానికి మరొక ఐదుగురు దుర్మరణము పాలవడానికి కారణభూతమైనటువంటి వైమానిక దళ విమాన ప్రమాదానికి దోహదము చేసిన కారణాలపై దర్యాప్తు జరిపేందుకు ఒక విచారణ సంఘాన్ని నియమించినట్టు రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ నేడు లోకసభలో తెలియజేశారు.

ఒక శాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ ఈవిషయము తెలిపిన రక్షణ మంత్రి దర్యాప్తు సంఘము నివేదిక వివరాల సభకు సమర్పించ గలమనీ అన్నారు.

అయూబ్‌ఖాన్

మాస్కో, ఏప్రిల్ 7

లెనిన్‌గ్రాడ్‌కు ఒకరోజు పర్యటనకు వెళ్ళిన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేటి ఉదయము తిరిగి మాస్కో చేరారు.

శుక్రవారంనాడు అయూబ్‌ఖాన్ తాష్కెంట్‌కు వెళ్ళుతాడు. సాంస్కృతిక సహకారము, ఆర్థికసహాయం గురించిన ఒప్పందాలమీద ఉభయ దేశాల ప్రతినిధులూ సంతకాలు చేయగలరని భావించబడుతున్నది.

1961 జనాభా లెక్కల పుస్తకాలు: జిల్లాల వారీగా ప్రచురణ

హైదరాబాద్, ఏప్రిల్ 7

జనాభా లెక్కలశాఖ 1961సం. లో ప్రచురించిన ఉత్తమ ప్రచురణల్లో జిల్లా జనాభా లెక్కలపుస్తకం ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లోని జనాభా లెక్కల నిర్వాహకసూపరింటెండెంట్ రాష్ట్రంలోనిప్రతి జిల్లాకు ఒక్కొక్క జనాభా లెక్కల పుస్తకాన్ని రూపొందించారు. వీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురిస్తున్నది.

జిల్లా జనాభా లెక్కల పుస్తకాల్లో ఆ యా జిల్లాలకు సంబంధించిన విషయాలు, వివరాలు సమగ్రంగా తర్చించడం జరిగింది. ఇందులోజనాభా లెక్కల పట్టీలతోపాటు పరిపాలనా రంగానికి సంబంధించిన వివరాలు గల పట్టీలు కూడా చేర్చబడ్డాయి. ఈ మాదిరి పుస్తకాల ప్రచురణ 1951 జనాభాలెక్కలతో ప్రారంభమయింది. నేటి 1961 జనాభాలెక్కలపుస్తకాలు వెనుకటి కన్న అనేక విధాలుగా మెరుగైనవి.

ఈ పుస్తకం నాలుగు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగంలో జిల్లా పుట్టు పూర్వోత్తరాలు, ప్రజాసాంఘిక, ఆర్థిక స్థితిగతులు, గత దశాబ్దంగా పరిపాలనకు సంబంధించిన వివిధ రంగాలలో జిల్లా సాధించిన పురోగతి, ముఖ్యప్రదేశాలు వంటి స్థానిక స్వరూపం తెలియజేయబడింది. ద్వితీయ భాగంలో పరిపాలనకు సంబంధించిన ప్రతి విషయమూ లెక్కలతో సహా వివరంగా యివ్వబడింది. తృతీయ భాగంలో జనాభా స్త్రీ పురుషనిష్పత్తి ఆర్థిక స్వరూపం, అక్షరాస్యత, భాష, తాలూకాస్థాయిలో కూడా వలస, పెడ్యూలుకులాలు, పెడ్యూలు తరగతులు మొదలయిన హాటిసంఖ్యలను సూచించే పట్టీలు వున్నాయి. చతుర్థ భాగంలో వివరంగా ప్రారంభం, గృహాలు, జనాభా, పెడ్యూలు కులాలు, పెడ్యూలు తరగతులు, అక్షరాస్యులు, కార్మికులు, కార్మికేతరులు, మొదలయిన వివరాలు గ్రామపార్టీగా, పట్టణ పార్టీగా యివ్వబడ్డాయి. ఈ చివరిదానిలో విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు ఆయా గ్రామాలలో, పట్టణాలలో ఎంతవరకు వున్నాయో తెలియజేస్తూ ఉప పట్టీలలో భూమిధర, వండేపంట, ఆక్కడి చేతివృత్తులు, వృత్తి పనివారలు మొదలైన విషయాలు, సహకార సంఘాలూ చేర్చబడ్డాయి. జిల్లాలో జరిగే సంతలు, తిరునాళ్లు మొదలయినవి ఆఖర్లో పొందుపరచబడ్డాయి. ఇందులో రెండుజిల్లాపటాలు ఉన్నాయి. ఒకదానిలో జనసాంద్రత మొదలైనవి రెండోదానిలో పరిపాలనావిభాగాలూ చూపించబడ్డాయి. తాలూకా మేప్ ప్రతి తాలూకాకు ఒక్కొక్కటి చొప్పువుంది. అందులో గ్రామాలు, అవి వుండే పోట్లు, వాటి సరిహద్దులు చూపించబడ్డాయి.

కడప, అనంతపురం జిల్లా జనాభా లెక్కల పుస్తకాలు అప్పుడే అమ్మకానికి సిద్ధముగా వున్నాయి. ఇవి బేగంపేటలోని రాష్ట్రప్రచురణశాఖలో లభ్యం కాగలవు. కర్నూలు, తూర్పుగోదావరి జిల్లా జనాభా లెక్కల పుస్తకాలు యిటీవలే ముద్రణపూర్తయ్యాయి. అవి కూడా అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. వీటిధరలు యీ క్రింది విధంగా వున్నాయి.

కడప జిల్లా జనాభా లెక్కల పుస్తకం	పుటలు 617	వెల	రు. 6.85
అనంతపురం జిల్లా జనాభా లెక్కల పుస్తకం	,, 688	,,	రు. 10.80
కర్నూలు జిల్లా జనాభా లెక్కల పుస్తకం	,, 686	,,	రు. 10.50
తూర్పుగోదావరి జిల్లాజనాభా లెక్కల పుస్తకం	.. 819	,,	రు. 12.0

మిగతా జిల్లాల పుస్తకాలు కొద్ది నెలల్లోఅమ్మకానికి సిద్ధంగావుంటాయి. జిల్లా జనభా లెక్కల పుస్తకాలు గట్టి అట్టతో బైండు చేయబడివున్నాయి. రాష్ట్రాల పునర్విభజన అనంతరం, పంచాయతీరాజ్ స్థాపనానంతరంజరిగిన తొలి జనాభా లెక్కలలో వ్యక్తిచేయబడిన అభిరుచిమేరకు యీ పుస్తకాలను సాధ్యమైనంత కనిష్ట ధరకు అందజేయవలెనని ప్రభుత్వం భావించి తగురీతిని యీ ధరల్ని నిర్ణయించింది.

నిజామాబాదు, చిత్తూరు, మహబూబ్‌నగర్, వరంగల్లు, గుంటూరు, కరీంనగర్ జిల్లా జనాభా లెక్కల పుస్తకాలు అచ్చులో వున్నాయి. రెండు మూడు నెలల్లో అమ్మకానికి సిద్ధం కాగలవు.

ఈ జిల్లాజనాభాలెక్కలపుస్తకాలు కావాలనుకున్న వ్యక్తులు, సంస్థలు హైదరాబాదు, బేగంపేటలోని ప్రచురణల శాఖ డైరక్టరుకు గాని లేదా వారి అనుమతి పొందిన ప్రాంతీయ ఏజంట్లనుగాని సంప్రతించండి. —....

గ్రీసు భూకంపంలో 30 వేల మందికి పైగా నిరాశ్రయత

ఏథెన్స్, ఏప్రిల్ 7

దక్షిణ గ్రీసులో 5 వ తేదీన సంభవించిన భూకంపంవల్ల 30 వేల మంది కనీసం నిరాశ్రయులైనారని గ్రీస్ సాంఘిక సంక్షేమ వ్యవహారాల మంత్రి తెలియజేశారు.

ఈ భూకంపం మూడు రాష్ట్రాలను దెబ్బతీసింది. కాగా నిరాశ్రయుల సంఖ్య ఇంకా పెరుగగల అవకాశమున్నట్లు భావించబడుతున్నది.

ఈభూకంపంలో 17 గురుచనిపోయినట్లు, 208 గురు గాయపడినట్లు అధికారికత్యా తెలుస్తున్నది.

నిరాశ్రయులకోసం గుడారాలు పంపబడ్డాయి.

భూకంపంవల్ల ధ్వంసమైన ప్రదేశాలలో ఇప్పటికి రెండుపార్టు రాజకీయ పర్యటించి ప్రజలను ఓదార్చింది.

రాజోలిబండా హెడ్ వర్క్స్ ఆధిపత్యం

మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శుల చర్చలు: త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాల మధ్య అపస్కృతంగా ఉన్న అంశాలను గురించిన పరిశీలనకై ఉభయ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు నేడిక్కడ చర్చలు జరిపారు.

ఉభయ ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా నిర్వహించే సేద్యపు నీటి ప్రాజెక్టుల సమర్థవంత నిర్వహణ విషయమూ, భాషా రాష్ట్రాల నిర్మాణ వ్యవహారానికి చెందిన అస్తులు అప్పుల పంపిణీ సమస్యలు కొన్నింటి విషయమూ నేటి సమావేశంలో చర్చకు వచ్చినట్లు మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాలచంద్రన్ చెప్పారు.

ఉభయ రాష్ట్రాల మధ్య పరిష్కారం కావలసినఅంశాలు చాలాఉన్నాయి. వాటిని అన్నింటినీ పరిశీలిస్తున్నాం. ఈవర్గీకరణ ప్రకారం ఉభయ ముఖ్యమంత్రులూ కలిసి ఆ అపరిష్కృతాంశాలపై నిర్ణయాలు గైకొనగలుగుతారు - అని కూడా ఆయన ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎన్. అనంతరామన్ ఈచర్చలు మరో రెండు సమావేశాలు జరిగితే ఒక స్థిరస్వరూపానికి వస్తాయని అభిప్రాయము వ్యక్తపరుస్తున్నట్లుకూడా శ్రీ బాలచంద్రన్ అన్నారు. రెండో సమావేశము మరో నెలరోజుల తరువాత జరుగుతుంది.

అక్రమాలోని విశేషాలను తెలియజేయడానికి ఉభయ ప్రధాన కార్యదర్శులూ నిరాకరించారు. రాజోలిబండా ఇరిగేషన్ ప్రాజెక్టు విషయము మాత్రము చర్చకువచ్చినట్లు ఇరువురూ చెప్పారు.

రాజోలిబండా హెడ్ వర్క్స్ మైసూరు రాష్ట్రములో ఉంది. యీ ప్రాజెక్టుకు సంబంధించిన 65 మైళ్ళ పొడవు కాలువలు, 87 వేల ఎకరాల సేద్య భూమి ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. 27 మైళ్ళ కాలువలు, 5 వేల ఎకరాల సేద్య భూమి మాత్రమే మైసూరులో వున్నది. కాబట్టి అధికప్రాంతము ఆంధ్రప్రదేశ్‌కు చెంది ఉన్నందున రాజోలిబండా హెడ్‌వర్క్స్‌మీద ఆధిపత్యం ఆంధ్రప్రదేశ్‌కు అందజేయాలనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోరుతున్నది. హెడ్‌వర్క్స్ తమప్రాంతములో ఉండికాబట్టి దాని ఆధిపత్యము తమకే ఉండాలనీ ఆంధ్రప్రదేశ్‌కు ఎంత నీరు రావలసి ఉంటుందో అంతా ఇస్తుంటామనీ మైసూరు ప్రభుత్వవాదన.

మైసూరు ప్రధాన కార్యదర్శి ఈ సాయంత్రమే విమానములో ఢిల్లీ వెళ్ళారు. ——

భారత వైమానిక దళానికి అమెరికా జెట్ విమానాలు

ఏరకానివి ఇచ్చేదీ ఇంకా నిర్ణయించ లేదట

వాషింగ్‌టన్, ఏప్రిల్ 7

భారత వైమానిక బలాన్ని పటిష్ఠం చేసేందుకు ఏరకమైన జెట్ విమానాలు ఇవ్వాలినదే విషయములో రక్షణశాఖ ఇంతవరకు ఒక నిర్ణయానికి రాలేదని ఈశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

భారత ప్రభుత్వము 1-5; 1-105 జెట్ ఫైటర్స్ కావాలని సూచన చేసినట్టు తెలుస్తున్నది.



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఏప్రిల్ 9

405.4 మీ. ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, రామాయణ కథాగానము 6-55 సూక్తి ముక్తావళి, ఖురాన్-ఇ-షెరీఫ్ 7-00 తె-వా, 7-15 సంకీర్తనము, (భక్తి పాటలు) 7-20 గాంధిమార్గము 7-45 తెనుగు హసన్: నిశార్ నందకుమార్: తబ్లా 8-00 అం-వా, 8-15 బృందగానం 8-30 ఎస్. రామకృష్ణ అయ్యర్.

మ॥ 12-30(విజయవాడనుండి 8లే) 1-00 (విజయవాడనుండి 8లే), 1-40 హిం-వా, 1-50 తె-వా. చిత్రసీమ. 2-10 ఉ-వా, 2-20 భువనేశ్వర్ మిశ్రా: వయొలిన్, శిశర్‌కణాధర్ చౌదరి వయొలిన్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-00 అం-వా, 9-15 ఇ-వా, 9-30 రేడియో నాటక సప్తాహం (విజయవాడనుండి 8లే); 10-30 అం-వా.

హైదరాబాద్-బి

42.02 మీ (హైదరాబాదు మాత్రమే) 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి. 8-00 హైదరాబాదు ఎ వలె.

మ॥ 42.02 మీ (హైదరాబాదు మాత్రమే 12-30 హైదరాబాదుఎ వలె, 2-10 లయ విన్యాసం పల్లవి: వింజమూరి వరదరాజ అయ్యంగార్ ఎమ్. శేషవరావు: వయొలిన్, వి. యస్. లక్ష్మీనారాయణన్: మృదంగం ఎస్. వెంకటరమణ: ఘటం ఎ. గోపాలం: కంజీరా.

60.12 మీ సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 అయిశేః (మద్రాసునుండి 8లే), 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి 8లే), 8-50 హైదరాబాదు ఎ వలె 9-15 ఎస్. రామకృష్ణ అయ్యర్ 9-30 హైదరాబాద్ వలె.

విజయవాడ

357.1 మీ ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాదు నుండి 8లే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈ మాసపుపాట 7-20 గాంధిమార్గము, 7-45 వి. దొరస్వామి అయ్యంగార్: వీణ 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, (హైదరాబాదునుండి 8లే), 8-30 హైదరాబాదు ఎ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. ఫిల్మ్ సంగీతం, 1-00 పనికావాడి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ప్రస్తుతాంశం, (హైదరాబాదునుండి 8లే), 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 అయిశేః (మద్రాస్‌నుండి 8లే). 7-45 సంగీత కచేరీ (మద్రాసునుండి 8లే), 9-00 అం-వా, 9-25 విరామ సంగీతం, 9-30 నాటక సప్తాహం (10-30 అం-వా. ——

మైసూరు పి-ఎస్. పి. శాసన సభ్యుల ఉపవాస దీక్ష

బెంగుళూరు, ఏప్రిల్ 7

భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనకు తమ వ్యతిరేకాభిప్రాయాన్ని ప్రకటించే నిమిత్తం మైసూరు శాసన సభలోని 5 గురు పి. ఎస్. పి. సభ్యులు నేడునిరాహార దీక్ష పూనారు.

వీరు ఈ ఒక్కరోజు విధాన సభ ముందు ఉపవాసం చేస్తున్నారు.

చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో వసంత నవరాత్రోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 7

శ్రీ విశ్వావసు నామసంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి శుక్రవారము 2వ తేదీనుండి ప్రారంభమైన వసంత నవరాత్రోత్సవాలు చైత్ర శుద్ధ నవమి శనివారము 10వ తేదీ వరకు జరుగుతాయి. ప్రతినిత్యము ఉదయం శ్రీరామాయణము పారాయణం సాయంత్రము శ్రీ సీతారాములవారి సేవ జరుగుతుంది. చైత్ర శుద్ధ నవమి. శనివారము మధ్యాహ్నము 12 గంటలనుండి శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవము తలంబ్రాలు అతివైభవముగా జరుగుతాయి.

4 వ సంయుక్త వారం

దారాసింగ్ యొక్క పటన మరియు రాక్ అండ్ రోల్ ప్రదర్శనాన్ని చూచి ఆనందించండి

ప్రముఖ ఫిలిమ్స్:

షేర్ దిల్



తా: దారాసింగ్, ప్రవీణ్ చౌదరి, అయంత్, షకీలాబాను భూపాలి, భగ్‌వాన్, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ నిపుణుడు. బిల్ రాబిన్‌సన్.

రచన, దర్శకత్వం: సంగీతం:
చాంద్. సి. రాంచంద్ర

పాటలు: హస్రత్ జైపురి.

అశోక్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30 9-30
-జగత్ పిక్చర్స్ రిలీజ్.

దండకారణ్య అభివృద్ధి కృషి అసంతృప్తికరం

అంచనాల కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

దండకారణ్య ప్రాంత అభివృద్ధి నిమిత్తము ఒక సమగ్ర పథకాన్ని తక్షణమే ఏర్పాటుచేయాలనీ, దండకారణ్యాభివృద్ధి సంస్థకు పూర్తి కాలపు అధ్యక్షుని నియమించాలనీ ఎస్టిమేట్ల కమిటీ సూచించింది. దండకారణ్యపునరుద్ధరణ కార్యక్రమం ఏమాత్రం సంతృప్తికరంగా లేదని ఈ కమిటీ నివేదికలో ఉంది.

దండకారణ్య అభివృద్ధి సంస్థలో అనధికార ముఖ్యుల్ని వేసుకుంటే దండకారణ్య ప్రాంత శాస్త్రీయమూలు విధానాల పట్ల పరైన పాంథుగ పునరుద్ధరణ జరుగగలదని కూడా అంచనాల కమిటీ తన నివేదికలో సూచించింది.

10 వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, రిరిజ, సూర్యకాంతి, గాజుల్ రి.

బసంత్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి!

మాధవి వారిచిత్రము

పాండవ వనవాసము

దర్శకత్వం: G. కామేశ్వరరావు నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: ప్రతిరోజు 2 ఆటలు:

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు ద్వాపర యుగంలో పాండవులు "శ్రీశైల క్షేత్రమును దర్శించి అందుకు నిదర్శనముగా మహాసాధ్వి సీతాదేవి ప్రతిష్ఠించిన "శివలింగం" వగైరాల రెండు రీళ్ళ డాక్యుమెంటరీ చిత్రం "శ్రీశైల క్షేత్రమహిమ" మాధవి ప్రొడక్షన్స్ వారి "పాండవ వనవాసంలో 1-4-65 నుండి సికింద్రాబాద్ ప్యారడైజ్‌లో ప్రదర్శించబడుచున్నది.

—వాణి రిలీజ్.

నేడే చూడండి!



ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30.

ఇందిరా సేవా సదనము

సైదాబాదు- హైదరాబాదు-36.

ప్రకటన

వయోజన స్త్రీల నుండి 8 వ తరగతి, కంటెన్సుడు కోర్సులో 2 సం॥ లు ఉచిత శిక్షణ పొందుటకు తమ దరఖాస్తులతో 12-4-1965 తేదీన ఉదయము 9 నుండి 12 గంటల వరకు జరుపబడు ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

(సం) సంగెం లక్ష్మీబాయి
గౌరవ కార్యదర్శిని.

ఉపాధ్యాయ సంఘం మొగల్ పురాశాఖ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 7

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మొగల్ పురాశాఖపర్యవసమావేశం నిన్న మొగల్‌పురా మాధ్యమిక పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నగరశాఖ అధ్యక్షులు శ్రీ కె. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారు 1965 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షులు శ్రీ జి.మల్లయ్య; ఉపాధ్యక్షులు శ్రీ కె.వి. యోగేంద్ర: కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీకాంతరావు; సహాయ కార్యదర్శి శ్రీ జి.వర్దారెడ్డి; కోశాధిపతి శ్రీ యమ్. లక్ష్మీనారాయణ: ఆర్థిక కమిటి సభ్యులు శ్రీమతి కమల, శ్రీ కె.వి. అప్పలాచారి.

అయూబ్‌ఖాన్

మాస్కో, ఏప్రిల్ 7

లెనిన్‌గ్రాడ్‌కు ఒకరోజు పర్యటనకు వెళ్ళిన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేటి ఉదయము తిరిగి మాస్కో చేరారు.

శుక్రవారంనాడు అయూబ్‌ఖాన్ తాష్కెంట్‌కు వెళ్ళుతాడు. సాంస్కృతిక సహకారము, ఆర్థికసహాయం గురించిన ఒప్పందాలమీద ఉభయ దేశాల ప్రతినిధులూ సంతకాలు చేయగలరని భావించబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీస్

దిగువ కట్టడపుపనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రదానానికి నియమితమైన తేదీలో సాయంత్రము 8-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంలోగల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజినీరుగారికే స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 8-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ సమయమున చెల్లించ వలసిన సెక్యూరిటీధరావతు	వాయు పని పూర్తి చేయు కాలము	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరుపత్రము లకై దరఖాస్తు స్వీకరింపబడు ఆఖరు తేది
1.	మహబూబ్‌నగర్ జిల్లాలో హైదరాబాద్ కర్నూల్ రోడ్డు మైళ్లు 22/0 నుంచి 50/0 వరకు పెంచబడిన మెటల్ బెల్టు పైన బ్లాక్ టాపింగ్ మరియు సీల్ కోటింగ్ చేయడం.	L. S.	రు. 10,075/-	రు. 10,075/-	ఒక సంవత్సరము	టెండర్ అమ్మబడునప్పుడు తెలియ జేయబడును	30-4-65	24-4-65 నుండి 28-4-65	27-4-1965

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకపు పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పైన వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు సమయాలలో ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

(యం. శివరామిరెడ్డి)
సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. మెదకు సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.

నాగాల్యాండ్‌లో పోరాట విరమణ గడువు పొడిగింపు

మోకాక్‌చుంగ్, ఏప్రిల్ 7

నాగాల్యాండ్‌లో పోరాట విరమణ వచ్చే మే 15వరకు పొడిగింపబడింది. నాగాలాండ్ శాంతి సంప్రదింపులు తిరిగి ప్రారంభించే అవకాశాలు అతి త్వరలో ప్రారంభింపబడుతాయి.

4వ సంయుక్త వారం

పద్మ పిక్చర్స్:

చిత్రలేఖ

(ఈస్టుమన్ కలర్)

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మినోముంతాజ్, మహమూద్, నూతన తార తోలనా.

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

పాటలు: సాహిర్

సారంగ్ హైదరాబాదు — మినర్వా నిజాంద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

ప్రతిరోజు ప్రేక్షకులచే క్రిక్కిరిసి పోవుచున్నవి...



ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

రేపే మధ్యాహ్నం 12-15కు గొప్ప విడుదల

హార్దీప్ ప్రొడక్షన్స్:

* జాన్వర్ *

(ఈస్టుమన్ కలర్)

నిర్మాత: హార్దీప్. దర్శకత్వం: భప్పీ సోని. సంగీతం: శంకర్ జైకిషన్

తా: షమ్మీకపూర్, రాజశ్రీ, రెహమాన్, శ్యామ, రాజేంద్రనాథ్, మధుమతి, అచల్ సహదేవ్, పృథ్వీరాజ్.



దిల్షాద్ హైదరాబాద్. అలంకార్ నిజాంబాద్

రేపటి నుండి 15వ తేది వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-15, 3-15, 6-15, 9-30

అడ్వాన్స్ బుకింగ్: మ॥ 11-00 నుండి 1-00 వరకు.

మరియు ప్రకాష్-గుల్బర్గా. లక్ష్మి-నాందేడ్ —దిల్‌షాద్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Gilkonda Printing Press, Hyderabad(A.)

నెమలి జాతీయ విహంగం పరిరక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 7

నెమలి భారతదేశపు జాతీయ విహంగంగా భారత ప్రభుత్వం 1963లో ప్రకటించింది. జాతీయ విహంగాన్ని సహృదయతతో పరిరక్షించడం, దానికి భద్రత కల్పించడం అవసరం. ఆంధ్రప్రదేశ్‌లోని వన్యమృగాలకు సంబంధించిన రిజర్వు అడవులు, రిజర్వుకాని అడవులు, బీడు భూములను 1965 సంవత్సరాంతంవరకు మూసివేస్తూ 1964 జూన్‌లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆంధ్ర క్రీడా నియమావళి కింద ఆ నియమావళిలోని 8వ షెడ్యూలు ప్రకారం ఇవ్వబడిన వేట లైసెన్సు నిబంధనలమేరకు ఆంధ్ర ప్రాంతంలో యీ ఏడాది పొడుగునా నెమలి వధులవేట నిషేధించబడింది. ఈ రాష్ట్రంలో చట్టంగానున్న వన్యమృగ పరిరక్షణ బిల్లు ప్రకారం నెమలి రక్షితపక్షి అగుటవల్ల యీవిషయాన్ని ప్రజలు గుర్తించి, నెమలికి అన్ని విధములైన భద్రతలను కల్పించవలసినదిగా వారిని కోరడమౌతున్నది.

.....

బాలసాహిత్య పోటీలు

హైదరాబాదు, ఏప్రిల్ 7

భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖవారు ప్రకటించిన 1965 సం. నికి సంబంధించిన 11వ బాలసాహిత్యబహుమతుల పోటీలో పాల్గొనేందుకు అవసరమయ్యే నియమ నిబంధనల సమాచారాన్ని తెలుసుకోదలచిన బాలసాహిత్య రచయితలు, ప్రచురణకర్తలూ ఆ సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్‌వద్ద నుండి పొందవచ్చును. భారత ప్రభుత్వంయింతకుముందు ప్రకటించినట్టుగా 11వ బాలసాహిత్య బహుమతుల పోటీకి తెలుగు ఎంట్రీలను హైదరాబాదు, విద్యాశాఖకు సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శికి గాక హైదరాబాదులోని విద్యాశాఖ డైరెక్టరుకు పంపించవలసిందిగా కూడా తెలియజేయడమౌతున్నది. ఎంట్రీలు విద్యాశాఖ డైరెక్టరుకు 30-4-65వ తేదీలోగా అందాలి. ఈ తేదీ తరువాత అందే ఎంట్రీలు పరిశీలించబడవు.

పబ్లిక్ అకౌంట్సుకమిటీ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 7

పబ్లిక్ అకౌంట్సుకమిటీ (1965-66) ప్రాథమిక సమావేశం, 1965 ఏప్రిల్ 17 వ. తేదీన సా. 8-00గంటలకు హైదరాబాదు, జూబ్లీభవనాలు. కౌన్సిలు హాలులో జరుగుతుంది. పబ్లిక్ అకౌంట్సు కమిటీ విధులనుగూర్చి హైదరాబాదులోని, ఆంధ్రప్రదేశ్ అకౌంటెంటు జనరల్ సభ్యులకు వివరిస్తారు.

.....

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 7

అంచనాల సంఘం (1965-66) ప్రాథమిక సమావేశం, 1965 ఏప్రిల్ 22 వ తేదీ సా. 8-00 గంటలకు హైదరాబాదు, శాసనసభ భవనంలోని సమావేశం గదిలో జరుగుతుంది యీ సంఘం పరిశీలించాల్సిన విషయాలను యీసమావేశంలో నెలకొల్పుచేస్తారు. అవసరమైతే 1965 ఏప్రిల్ 23 వ తేదీన కూడా యీ సంఘము సమావేశము జరుగుతుంది.

.....

సబార్డినేటు లెజిస్లేషన్ కమిటీ

హైదరాబాద్, ఏప్రిల్ 7

సబార్డినేటు లెజిస్లేషన్ (1964-65) కు చెందిన కమిటీ తరువాయి సమావేశాలు, 1965 ఏప్రిల్ 17 వ తేదీన సా. 8-00 గంటలకు, ఏప్రిల్ 19 వ తేదీన హైదరాబాదు, శాసన సభాభవనం సమావేశం గదిలో జరుగుతాయి. 1959 వ సం. ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తులు సమితుల చట్టంకింద చేయబడిన నియమావళులు, నోటిఫికేషనులు యీ సమావేశంలో పరిశీలించబడ్డాయి.

—

రాళ్ళగెడ్డపై ఆనకట్ట

హైదరాబాదు, ఏప్రిల్ 7

శ్రీకాకుళంజిల్లా, పాలకొండ తాలూకా జిల్లేరుపాడువద్ద రాళ్ళగెడ్డ పయి ఆనకట్ట నిర్మాణానికి గాను ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులు కలుపుకునిరు, 2,90,740 లూ పనులకు రూ. 2.51.150 లూ ఖర్చును ప్రభుత్వం మంజూరుచేసింది

—

కట్టలేరు వాగుపై ఆనకట్ట

హైదరాబాద్, ఏప్రిల్ 7

ఖమ్మంజిల్లా, మధిర తాలూకా, గంగదేవిపాడు గ్రామంవద్ద కట్టలేరు వాగుపై ఆనకట్ట నిర్మాణానికి ప్రత్యక్ష పరోక్ష ఛార్జీలతోసహా మొత్తము రూ. 12,47,000 ల ఖర్చు అంచనాకు సంబంధించిన సవరించబడిన పరిపాలనా అనుమతిని ప్రభుత్వం అంగీకరించింది.

—....

ఎమ్మిగనూరు పురపాలక సంఘం

హైదరాబాదు, ఏప్రిల్ 7

కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు గ్రామ పంచాయతీని దాని రెండు శివార్లగ్రామాలు వెంకటాపురం, శారదాపురంలతో సహా కలిసివున్న ప్రాంతాన్ని ఎమ్మిగనూరు పురపాలక సంఘంగా ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఏప్రిల్ 1వ తేదీనుండి అమలులోకి వచ్చింది.

.....

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఏప్రిల్ 7

మైసూరు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ కె. కాలచంద్రన్, ఉదయం, గవర్నరు, శ్రీమతి పొన్నమ్మథాను పిళ్ళైలను కలిశారు శాసనసభ్యులు శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు. భారత పరిపాలనా నిర్వహణసిబ్బంది కళాశాలలో శిక్షణపొందుతున్న సర్వశ్రీ వి.కె.ఉన్ని పి.హెచ్.రామస్వామి, కె.ఎమ్. సింగ్ సి.ఎం.షా, హెచ్.ఆర్. చతుర్వేది, గవర్నరును కలిశారు.

సాయంత్రము రవీంద్రభారతిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాలకు గవర్నరు ప్రారంభోత్సవముచేశారు. శ్రీమతి పొన్నమ్మథానుపిళ్ళై బహుమతులను ప్రదానం చేశారు.

నక్షత్ర వీధులు ఎలా ఏర్పడతాయి?

మనభూమి, సూర్యుడూ యితర గ్రహాలూ వుండే నక్షత్ర వీధిలో దాదాపు 15వేల కోట్ల నక్షత్రాలున్నాయి. విశ్వములో ఇలాంటివే అనేక నక్షత్ర వీధులున్నాయి.

ఈ నక్షత్రవీధులు ఎలా యేర్పడతాయో శాస్త్రజ్ఞులు సూత్రప్రాయముగా తెలుసుకున్నారు. కొన్నికోట్ల సంవత్సరాల క్రితం ప్రజ్వలించిన వాయుపదార్థాలు గురుత్వాకర్షణ శక్తిచే ఒత్తబడిన ఫలితముగా యీ నక్షత్రవీధులు ఏర్పడుతున్నాయి. కాని శాస్త్రజ్ఞులకింకా స్పష్టంకాని విషయమేమంటే, ఈ నక్షత్రవీధులకు మరచుట్టలాగ తిరిగి వుండే శాఖలుంటున్నాయి. అవి యెలా ఏర్పడ్డాయో తెలియలేదు. ఈ విషయమై ప్రముఖ సోవియట్ ఖగోళ భౌతిక శాస్త్రజ్ఞులయిన ఆచార్య సోలమన్ పికెల్నర్ పరిశోధన చేస్తున్నారు.

నక్షత్ర నిర్మాణం

మన నక్షత్రవీధిలో వివిధవయస్సులు గల నక్షత్రాలున్నాయని పరిశోధనలు తెల్పుతున్నాయి. వాటిలో మరచుట్టలాంటి శాఖలు తరుణ నక్షత్రాలకే కనబడుతున్నాయి. నక్షత్రాలు గా యేర్పడే వాయు పదార్థాన్ని నిలిపివుంచే శక్తిఏమిటి? చాలా మంది శాస్త్రజ్ఞుల అభిప్రాయములో విద్యుత్ అయస్కాంతపు శక్తులే ఆ వాయు పదార్థాన్ని నిలిపి వుంచుతున్నాయి. ఈ విద్యుత్ అయస్కాంత శక్తులు నక్షత్ర చలనాన్ని మార్చకపోయినప్పటికీ వాయుపదార్థపు పరివర్తనను అదుపులో పెట్టగలవు.

మన నక్షత్రవీధికి వుండే మరచుట్ట శాఖలలో శక్తిమంతమయిన అయస్కాంత మండలం వుంది. ఈ అయస్కాంత శక్తి యొక్క రేఖలు ఆ నక్షత్ర వీధి శాలూకు లోదనిలోకి వ్యాపిస్తూ వుంటాయి కూడ. నక్షత్ర వీధి మెల్లగా ముడుచుకుంటున్న కొద్దీ యీ వాయుమేఘం ఆ అయస్కాంత మండలాన్ని నొక్కుతుంది. మొదటి తరానికి చెందిన నక్షత్రాలిలా ఘనీభవించగా మిగిలిన వాయు పదార్థం అయస్కాంత మండలాన్ని తనతో లాగుతూ క్రమంగా ముడుచుకుంటూ వుంది.

యెక్కువ ఒత్తుగా వున్న కేంద్ర మండలంలో యేర్పడ వారంభించిన నక్షత్రనిర్మాణం యీ అయస్కాంత మండలపు అదుపాజ్ఞల క్రిందనే జరిగింది. నక్షత్రవీధియొక్క సమతలానికి దాని చెలువల వున్న అయస్కాంత రేఖలకూ మధ్యనున్న కోణం 90 డిగ్రీలుంటే, నక్షత్ర నిర్మాణం వివిధ దిక్కులలో జరగవచ్చు. దాని మూలముగా నక్షత్రవీధికి పలుశాఖలు యేర్పడతాయి. నక్షత్రనిర్మాణం పూర్తి అయిపోయిన వెంటనే యీశాఖలు మరచుటలాగ వంగుతాయి.

పికెల్నర్ సిద్ధాంతం

అయితే చాలా పరిమిత రంగములోనే ఒకేరీతిగా యీ నక్షత్రాలు పంపకము జరగడానికి కారణంఏమిటి? ఆచార్య పికెల్నర్ అభిప్రాయంలో ఒక షాక్ తరంగమువల్ల అది జరిగి వుండాలి. ఆయన సిద్ధాంతం ప్రకారం నక్షత్రాలు ఒకవీధిగా యేర్పడడానికి ముందు వాటిమధ్యలో ఒక శక్తిమంతమయిన పేల్పులుడు సంభవించివుండాలి. కొంతకాలం అయిన తరువాత యీ పేల్పులుడు తన శక్తినంతనీ ఖర్చుపెట్టేస్తుంది. అప్పుడా తరంగం విస్తరించకుండా నిలిచి పోతుంది. అటువంటి నిస్తబ్ధ పరిస్థితిలో వాయువు తిరిగి కేంద్రానికి రాకుండా కొన్నిచోట్ల సంవత్సరాలు అలాగే వుండి పోగలదు. అప్పుడా వాయువు చల్లబడి నక్షత్రాలుగా రూపొందుతుందని అంచనాలు తెల్పుతున్నాయి. ఆ విధంగా అనేక పిల్ల నక్షత్రాలు ఏర్పడతాయి. ఈ పిల్లనక్షత్రాలే నక్షత్రవీధికి శాఖలు అవుతాయి. మొదట ఏర్పడిన నక్షత్రాలు కొంతదూరము వరకూ పిల్ల నక్షత్రాలను మరచుట్టలాగ వంగకుండా నిలిపి వుంచగలవు.

విశ్వరూపం క్రమంగా మారిపోతోంది. ప్రస్తుతం నక్షత్ర వీధులలో శక్తిమంతమయిన పేల్పులు చాలా అరుదుగా జరుగుతున్నాయి. అయితే, నక్షత్రవీధుల నిర్మాణం ప్రధానముగా పూర్తిఅయిపోతుందని ఇది సూచిస్తోందా? భవిష్యత్తులో యీ నక్షత్ర వీధులు యెలా పరిణమిస్తాయి? ఈ సమస్యలను గురించే ఖగోళభౌతిక శాస్త్రజ్ఞులిప్పుడు పరిశోధనలు జరుపుతున్నారు.

(అనతోలిజ సోవ్)

.....

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, ఏప్రిల్ 7

జిందా తిలస్మాత్ కార్ఖానా కార్మికులకు, యజమానులకుమధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చు నైమై హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ప్రభుత్వం నివేదించింది.

రాకపోకలు

న్యాయ, శాసనసభ, జైళ్ళ శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఏప్రిల్ 8 వ తేదీన హైదరాబాదు నుంచి కారులో బయలుదేరి విజయవాడ వెళ్తారు. ఆ తరాత నరసాపూర్ వెళ్తారు. మరుసటిరోజు అంతర్వేది, అమలాపురం వెళ్తారు. ఏప్రిల్ 11 వ తేదీన కాకినాడ వెళ్లుతారు మరుసటిరోజు అన్నవరం వెళ్లుతారు. ఏప్రిల్ 13 వ తేదీన దేవీపట్నం, కూనవరం, భద్రాచలం సందర్శిస్తారు. ఏప్రిల్ 15వ తేదీన ఖమ్మంవెళ్ళి ఆదేరోజు రాజధానికి తిరిగి వస్తారు.

రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి, ఏప్రిల్ 8వ తేదీన హైదరాబాదుమండి కారులో బయలుదేరి, లక్సెట్టిపేట వెళ్ళుతారు. అక్కడ జిల్లా వ్యవసాయ సెమినారుకు అధ్యక్షత వహిస్తారు, ఆ తర్వాత వరంగల్లు వెళ్ళుతారు. ఏప్రిల్ 9వ తేదీన రాజధానికి తిరిగివస్తారు. ఏప్రిల్ 10వ తేదీన బయలుదేరి నెక్కొండ వెళ్ళుతారు. అక్కడ జరిగే బజార సమావేశంలో పాల్గొంటారు. ఏప్రిల్ 12వ తేదీన హనుమకొండలో జిల్లా పరిషత్తు సమావేశంలో పాల్గొంటారు. ఆదేరోజు సాయంత్రం రాజధానికి తిరిగివస్తారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. సుబ్బారెడ్డి, ఏప్రిల్ 10వ తేదీన హైదరాబాదునుంచి జైలుదేరి రాజమండ్రి వెళ్లుతారు. మరుసటిరోజు రామచంద్రాపురం తాలూకాలోని ఎర్రపోతవరం గ్రామంలో వంతెన నిర్మాణానికి పునాదిరాయి వేస్తారు. ఆ తర్వాత కాకినాడ వెళ్ళుతారు. ఏప్రిల్ 12వ తేదీన శాళ్ళరేవు పంచాయతీ సమితికి వెళ్లుతారు. ఆ తర్వాత పిఠాపురం పంచాయతీ సమితి, మునిసిపల్ కార్యాలయాలను సందర్శిస్తారు. ఏలూరు జేసీక్ రైతుల సమావేశంలో పాల్గొంటారు. వాగులపెల్లి వెళ్ళి అక్కడ విద్యుచ్ఛక్తి ప్రాంగణోత్సవంలో పాల్గొంటారు తునివెళ్ళుతారు ఏప్రిల్ 14వ తేదీన బలిమెలడాం కంట్రోలుబోర్డు సమావేశంలోపాల్గొంటారు. మరుసటిరోజు ఎగువ, దిగువ సీలేరు ప్రాజెక్టులను పరిశీలిస్తారు. ఏప్రిల్ 16వ తేదీన తుని, ధవళేశ్వరంలకు వెళ్ళుతారు. మరుసటిరోజు కోరుకొండ పంచాయతీ సమితిని సందర్శిస్తారు. కొత్తపల్లి వెళ్ళి బురద గాలువను పరిశీలిస్తారు. ఆ తర్వాత రాజమండ్రి వెళ్ళుతారు. ఏప్రిల్ 18వ తేదీన రాజధానికి తిరిగివస్తారు,

సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి 10వ తేదీన కారులో వరంగల్లుకు బయలుదేరి వెళ్తారు. ఆ తర్వాత నెక్కొండలో బజారా సమావేశంలో పాల్గొంటారు మర్నాడు రాజధానికి తిరిగివస్తారు.

మళ్ళీ వీరు 18న విజయవాడకు బయలుదేరి వెళ్తారు. మైలవరంలో హరిజన పనివారల సమావేశంలో పాల్గొంటారు. తిరువూరులోని వ్యవసాయ కాంగ్రెసు కూలి పనివారల సమావేశాన్ని ప్రారంభిస్తారు. మర్నాడు గొల్లపల్లిలో హరిజన కార్మికుల సమావేశంలో పాల్గొంటారు. సాయంకాలం గుడివాడలో కృష్ణాజిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ సమితి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు 20వ తేదీన ఇబ్రాహీంపట్నంలో కార్మికుల సమావేశంలో పాల్గొంటారు. ఆదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

పంచాయతీరాజ్ శాఖామంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఏప్రిలు 10 వ తేదీన హైదరాబాదునుంచి జైలుదేరి విజయవాడ వెళ్తారు. మరుసటిరోజు సత్తెనపల్లి తాలూకాలో పర్యటిస్తారు. ఏప్రిలు 12తేదీన విజయవాడలో జరిగే అఖిలభారత చేనేత వారోత్సవాలలో పాల్గొంటారు. ఏప్రిలు 13 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

.....

ఆదిలాబాదు జిల్లాలో ఉత్తమ సమితిగా ముథోల్

నిర్మల్, ఏప్రిల్ 7

ఆదిలాబాదు జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతిగా సారంగాపూర్ జిల్లాస్థాయిలోనే ఉత్తమ సమితిగా ముథోల్ సమితి ఎన్నుకోబడినవి. గ్రామ పంచాయతికి రు.5 వేలు, సమితికి రు.10,000 బహుమతి ఇవ్వబడుతుంది.

ఈ దిగువ పంచాయతులు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రథమశ్రేణి పంచాయతులుగా ఎన్నికయినవి కూడా. వీటికి ఒక్కొక్కదానికి రు. 1000 చొప్పున బహుమతి ఇవ్వబడును.

నిర్మల్ సమితిలో వడ్యాల గ్రామ పంచాయతి, ముథోల్ సమితిలో సొంలీ గ్రామపంచాయతి, లక్సెట్టిపేట సమితిలో సింగ్‌రాయిపేట్ గ్రామ పంచాయతి, భానాపురం సమితిలో మస్కాపూర్ గ్రామ పంచాయతి.

లేఖిణి

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రాల గనులు

ఆర్యా!

ఆంధ్రప్రదేశంలో గనుల సంపద మిక్కిలిఅపారమైనది. వజ్రాల గనులు. బంగారుగనులు ఇనుము, బొగ్గు మొదలగు గనులులెక్కకు మిక్కిలిగా వున్నవి. వీటి విషయమై ప్రభుత్వమునకు వుండవలసినంతశ్రద్ధలేకభూమిలో వున్న యీ సంపదను విస్మరించడం జరుగుతూవుంది.

శ్రీ పింగళి పరశురామయ్యఆంధ్రప్రదేశ్‌లో గల వజ్రాల గనులను గురించి అనేక పరిశోధనలు జరిపి యీ గనులు ఎక్కడెక్కడవున్నవో తెలుసుకొని చాలా శ్రమపట్టి సేకరించి వుంచారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు యీ విషయమై వెంటనే తగుశ్రద్ధ వహించి, వజ్రాల గనుల వివరములు తెలుసుకొనుటకు శ్రీ పింగళి పరశురామయ్య గారి అధ్వర్యము క్రింద రాష్ట్ర స్థాయిలో ఒకవున్నతాధికార సమావేశమును ఏర్పాటుచేసి ఆంధ్ర భూమిలోవున్న వజ్రాలగనులను పైకి తీయవలసిన ఏర్పాట్లుచేసి రాష్ట్ర సంపదను పెంపొందించ వలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన చేస్తున్నాను. ఇట్లు

జి కోటయ్య

ప్రధాన కార్యదర్శి,
ఏలూరు, ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు.

....

నాలుగు నిమిషాలలో మోటారు కారును శుభ్రంచేసే యంత్రం

లండన్, ఏప్రిల్ 7

నాలుగు నిమిషాలలో ఒకటి చొప్పున మోటారు కార్లను శుభ్రం చేసే ఆటోమేటిక్ యంత్రాన్ని స్కాట్లాండ్‌లో ఒక సంస్థ రూపొందించివది. ఇట్టి యంత్రాలన్నింటిలో ఇదే తక్కువ ఖరీదుదనీ త్వరగా పనిచేసే యంత్రమనీ అంటున్నారు. గంటకు 80 మోటారుకార్లవరకూ శుభ్రము చేయవచ్చునట.

కన్వేయర్ భాగం పొడవు 5రిఅడుగుల 6 అంగుళాలు:- కడిగేది, శుభ్రం చేసేది, ఎండబెట్టేది మొత్తం మూడు విభాగాలు అందులో.

-మురికిని కడిగివేసే రసాయనాలను మోటారు కారుమీద చల్లగానే కుంచెలు పనిచేయ నారంభించుతవి. రకరకాల మోటారు కార్ల నూ రుద్ది శుభ్రంచేసేందుకువీలుగా అమర్చిఉంటవి కుంచలు. మోటారు కారుకు రెండువైపులా ఉండే రబ్బరు గొట్టాలలో నుంచి వేగంగా నీళ్ళు పైకివచ్చి కడిగివేస్తవి. ఆతరువాతవేడిగాలి బయటికి వచ్చి ఎండపెడుతుంది. ఆటుతరువాత 'పాలిషింగ్' జరుగుతుంది.

—

మచిలీపట్నం రేవు ద్వారా ఎగుమతికిమరో 3 మాసాలకు అనుమతి

ఢిల్లీనుంచివచ్చిన పి. డబ్ల్యు. డి. మంత్రి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 7

ఇదివరకు భారత ప్రభుత్వం మచిలీపట్నంరేవు ద్వారా ఎగుమతులు నిలిపివేయాలంటూ పంపిన ఉత్తరువును సవరించి మరో మూడు మాసాలపాటు ఎగుమతిసాగించటానికి అనుమతిచ్చింది

ఈ విషయాన్ని నిన్ననే ఢిల్లీనుంచి వచ్చిన పి.డబ్ల్యు.డి. శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పత్రికల వారికి తెలియజేస్తూ, ఈ మూడు నెలల కాలములో రోజుకు 800 టన్నులు మాత్రమే లోడ్ చేయగలుగుతున్న వేగాన్ని కనీసం అవసరమైన 1200 టన్నుల మేరకు పెంచగలుగుతామని అతను వెలిబుచ్చారు.

ఇప్పుడు రెండు డ్రెడ్జర్లు పనిచేస్తున్నాయని, మరో డ్రెడ్జరు ఏప్రిల్ 11 తేదీన పని ప్రారంభిస్తుందని, ఇవి కాక రెండు టగ్‌లు కూడా రప్పించబడుతున్నాయని వీటన్నిటఫలితంగా ఎగుమతి వేగం పెరగవచ్చునని అన్నారు.

ఈ రేవులో ప్రస్తుతం 8 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

....

కాచీగూడ సెక్టరు

ఉపాధ్యాయుల సంఘఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 7

ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో 5 వ నగరఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి అధ్వర్యమున కాచీగూడాసెక్టరు ఎన్నికలు జరుపబడి ఈ క్రింది నూతన కార్యవర్గము ఎన్నుకొనబడినది:

అధ్యక్షులు: శ్రీ ఎ.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్.వి.రంగారావు, కార్యదర్శి: శ్రీ హనుమంత రెడ్డి: సంయుక్త కార్యదర్శి: శ్రీమతి సరోజినీదేవి; కోశాధికారి: శ్రీ జి. లక్ష్మణాచారి.

మహబూబునగరంలో కాలేజీకై రు. లక్షా 8 వేలు 24 ఎకరాల భూమి విరాళం

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 7

జిల్లాకేంద్రమైన మహబూబునగర పట్టణములో కాలేజీ నిర్వహణకయి ఇంతవరకు 1 లక్షా 8వేల రూపాయలు విరాళ రూపములో వసూలయినట్లు కాలేజీకమేటిఅధ్యక్షులు శ్రీ పి.హన్మంతరావు (యం పి.) తెలియజేశారు. శ్రీ డి కె. సత్యారెడ్డి 10వేల విరాళం ఇచ్చారు వనపర్తి రాజా శ్రీ రామేశ్వరరావు. 25000; ఆత్మకూరు రాజా సోమభూపాల్ రు. 800, కొల్లాపురం రాజా రు. 1116 విరాళము ఇచ్చుటకై వాగ్దానములు చేశారని తెలుస్తున్నది.

కాలేజీ భవన నిర్మాణమునకై స్థానిక పురపాలక సంఘమువారు బోయపల్లి రైల్వే గేటు సమీపములో 24 యెకరముల భూమి విరాళముగా ఇచ్చారు. కాలేజీ కమిటీవారి ప్రత్యేక ఆహ్వానముపై హైదరాబాదునుండి నలుగురు ప్రొఫెసర్లు ఈ నెల 4వ తేదీన చుట్టి వచ్చి కాలేజీ వ్యవహారాలు తెలుసుకొని ఆ రోజు జరిగిన కాలేజీ కమిటీ సమావేశములో పాల్గొన్నారు. దాదాపు ఆరువేల విలువచేసే కాలేజీ పరికరాలను తెచ్చుటకై ఈ సమావేశములో నిర్ణయించబడినది.

స్థానిక ఖాదీ ప్రస్టువారి భవనములో జూన్ మాసములో ఈ కాలేజీ ప్రారంభము కానున్నట్లు కూడా తెలుస్తున్నది.

....—

వెనుకబడిన తరగతులకు కల్పించే విద్యా సౌకర్యాలు

వినియోగించుకోవాలని సలహా

మచిలీపట్టణం, ఏప్రిల్ 7

ప్రభుత్వం కల్పించే విద్యా సౌకర్యాలను వెనుకబడిన తరగతులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఇక్కడ సలహా ఇచ్చారు.

గత ఆదివారం ఇక్కడ ఒక విద్యాసంస్థ వార్షిక బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్ష వహిస్తూ వెనుకబడిన తరగతుల సంక్షేమానికై ప్రభుత్వం ప్రత్యేక శాఖ నొకటి ఏర్పాటుచేసిందని అన్నారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (లైసెన్స్‌శాఖ)

ప్రకటన

దారుషఫా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీసులో 29-3-65న వేలం సమయములో నిలిపివేయబడినట్టి దిగువ అంశములను 15-4-1965 సా॥ 2-00 గం. వేలంలో అమ్మబడునని ఇందుమూలమున తెల్పనైనది.

వ. సంఖ్య	కాలు స్వరూపం
(1)	చిరాగ్‌అలీ లేన్‌లో మున్సిపల్ కోర్టులో సైకిల్ స్టాండ్.
(2)	గడ్డిఅన్నారంలోని పచ్చిక భూమి కంటాక్టు.
(3)	దిల్సుఖ్‌నగర్‌లోని ,, ,,
(4)	బసంతి బంగ్లాలో మామిడిమండి కంటాక్టు.
(5)	అంబర్‌పేటలోని పచ్చికభూమి కంటాక్టు.
(6)	కవాజయాలోని ,, ,,

పనిరోజులలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం (లైసెన్స్‌శాఖ) నుండి పొందగలిగే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంచే ఆమోదించబడిన అమ్మకం ప్రకటనలలోని మామూలు మరియు ప్రత్యేక నిబంధనలబట్టి వేలం జరుగును.

ఆరోగ్యశాఖాధికారి.
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

రేపే మ॥ 12-00కు గొప్ప విడుదల

సమాజాన్ని బలహీనపరిచే శక్తులను నిర్మూలించే సాధనంగా మహిళా విద్యప్రాముఖ్యాన్ని హృదయంలో పాదుకొలిపే ప్రబోధశీలినిగాథ.

రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి:

చదువుకున్న భార్య

దర్శకత్వం: కె. బి. నాగభూషణం. సంగీతం: అత్మారామ్.

తా: కాంతారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, వాసంతి, నాగయ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, చలం, శారద, పేకేటిశివరాం

ప్రభాత్ హైద్రాబాద్ — నటరాజ్ నిజాంద్రాబాద్

శుక్ర, శని, ఆది ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-00, 3-00, 6-15, 9-30

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ — రోజ్ టాకీస్ కరీంనగర్